జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఇకపై పర్యాటక శాఖ ద్వారా
# తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం

- శ్రీ వారి భక్తులకు శుభవార్త
- టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వినతికి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలను పునరుద్ధరించనున్న పర్యాటక శాఖ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ వెలగపూడి సచివాలయంలో జరిగిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగింది.

గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన మిగతా.. 2లో



# వం'సీను' ముగిసింది!



- ఇక కొడాలి, రోజా, సజ్జల, పెద్దిరెడ్డి, కాకాణి, అప్పిరెడ్డి, అవినాష్, జోగి, ద్వారంపూడి, గుడివాడ అమర్నాధ్ కథ మిగిలింది
- ముందస్తు బెయిల్‌పై అవినాష్, అప్పిరెడ్డి, జోగి రమేష్, అరవ సత్యం
- మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుతో టీడీపీ శ్రేణుల ఖుషీ
- తాము కోరుకుంటుంది ఇదేనంటూ అభినందలు
- వారికి బెయిల్ రాకుండా చూడాలంటూ సోషల్‌మీడియాలో హెూరెత్తుతున్న పోస్టింగులు
- సమర్థుడైన లాయర్‌ను పెట్టాలని తమ్ముళ్ల డిమాండ్
- ఇప్పటికే ప్రభుత్వ లాయర్లు విఫలమవుతున్నారంటూ పెదవి విరుపు
- మంగళగిరి పార్టీ ఆఫీసుదాడి నిందితులకు బెయిల్‌పై తమ్ముళ్ల అసంతృప్తి
- వంశీ కేసును సీనియర్ లాయర్ వాదించాలంటున్న తమ్ముళ్లు
- లోకేష్ చెప్పింది లీగల్‌గానే జరుగుతుందంటున్న సీనియర్లు
- కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచన
- తమపై ఒత్తిడి పెంచితే లాభం లేదంటున్న నాయకత్వం
- తప్పు చేసిన వారిని విడిచిపెట్టేది లేదని పార్టీ స్పష్టీకరణ
- జగన్ మాదిరిగా అడ్డగోలు అరెస్టులు చేస్తే ఎలా?
- సోషల్‌మీడియా సైనికుల కోరిక నెరవేరుతుందని టీడీపీ నాయకత్వ హామీ

(మార్తి సుబ్రహ్మణ్యం)

హమ్మయ్య.. ఎట్టకేలకు లక్షలాదిమంది టీడీపీ సోషల్‌మీడియా సైనికులు, క్షేత్రస్థాయి పార్టీ సైనికుల ఆత్మలు శాంతించాయి. ఏడునెలల నుంచి చెవినిల్లు కట్టుకుని.. 'వారిని ఇప్పటిదాకా ఎందుకు అరెస్టు చేయడం లేద'ంటూ, కట్టలు తెగిన ఆగ్రహంతో కూటమి సర్కారుపై సోషల్‌మీడియా వేదికగా విరుచుకుపడుతున్న సోషల్ మీడియా పసుపుదళాలు.. వైసీపీతో నేరుగా తలపడి అన్ని రకాలుగా నష్టపోయిన టీడీపీ క్షేత్రస్థాయి యోధుల ఆత్మలు.. జమిలిగా శాంతించాయి. కారణం.. నిండు సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు భార్యపై నోరుపారేసుకున్న.. గన్నవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీని, హైదరాబాద్ నుంచి విజయవాడకు పట్టుకువచ్చి అరెస్టు చేయడమే!




గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ముద్దాయి అయిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీని, పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తీసుకువచ్చారు. కృష్ణలంక పోలీసుస్టేషన్‌లో దాదాపు 8 గంటల విచారణ తర్వాత, ఆయనకు వైద్యపరీక్షలు చేసి ఎస్సీఎస్టీఅట్రాసిటీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు.

గన్నవరం పార్టీ ఆఫీసుపై దాడి చేసిన వంశీ అనుచరులపై, అందులో పనిచేసే సత్యవర్ధన్ అనే ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే తాజాగా అదే సత్యవర్ధన్ అనే ఫిర్యాదుదారు, తనను పోలీసులు బెదిరించి వంశీ అనుచరులపై ఫిర్యాదు చేయించినందున, తాను ఆ కేసును ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టులో చెప్పడం సంచలనం సృష్టించింది. దానికి సంబంధించి తాను మాట్లాడిన వీడియోను కూడా కోర్టుకు సమర్పించాడు.

దానితో అనుమానం వచ్చిన పోలీసులు తీగలాగితే వంశీ డొంక కదిలింది. ఫిర్యాదుదారుడిని వంశీ అనుచరులు కిడ్నాప్ చేసి, తాము చెప్పించిన మాటలను వీడియో తీసి, దానిని ఫిర్యాదుదారుడి చేతనే కోర్టుకు ఇప్పించారని తేలింది. పైగా సత్యవర్ధన్ కొద్దిరోజుల పాటు కనిపించకపోవడం మరిన్ని అనుమానాలకు దారితీసింది. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు సత్యవర్ధన్ ఆచూకీని అన్వేషించగా, అతనిని వేరొక ప్రాంతంలో బంధించినట్లు తేలింది.

దళితుడైన సత్యవర్ధన్‌ను తీసుకువచ్చిన పోలీసులు.. అతని ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే వంశీని, హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇక వంశీ అనుచరులైన ఎలిమినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిని విజయవాడలోనే అరెస్టు చేశారు. వీరందరిపై ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసుతోపాటు, కిడ్నాప్ కేసు కూడా పెట్టారు. బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కేసులు నమోదు చేశారు.

కాగా టీడీపీనేత శ్రీనివాసరావు షాపు కూల్చివేత, యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం, రంగబాబుపై దాడి కేసు, హనుమాన్‌జంక్షన్ నకిలీ ఇల్లపట్టాల కేసులోనూ వంశీపై కేసులు ఉన్నాయి. ఇదీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు కథ. నిజానికి వంశీని ఇప్పటివరకూ అరెస్టు చేయని కూటమి సర్కారు అసమర్థత–వైఫల్యంపై.. పార్టీ శ్రేణులు సోషల్‌మీడియా వేదికగా, గత ఏడునెలల నుంచి నిప్పులు కురిపిస్తున్నారు. "పోలీసులు, ప్రభుత్వ మిగతా.. 2లో



06

మరో నాలుగైదు మృగాలు కూడా ఊచలు లెక్కపెట్టాల్సిందే..




09

ఇరుక్కున్న వంశీ!

# అనుకున్న పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

- అన్ని అనుమతులు, నిధులు ఉన్న ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదు
- 2027 జూన్ లక్ష్యంగానే పోలవరం పనులు జరగాలి
- పోలవరం ఫలితాలు వచ్చేనాటికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అదుబాటులోకి రావాలి
- గ్రౌండ్ వాటర్ పెంపుపై ప్రణాళికకు నాలుగు శాఖల మంత్రులతో కమిటీ
- వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక ఫోకస్...త్వరలోనే ప్రాజెక్టును సందర్శిస్తా
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి:** సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో లక్ష్యాల మేర పనులు జరగాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందని.. వాటిని సరిదిద్ది, రైతులకు సాగునీరు అందించాలంటే.. లక్ష్యాలను చేరుకునేలా వేగంగా పనులు జరగాలని అన్నారు. ముఖ్యంగా పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజుకు ఎంత పని జరగాలి, ఈ నెలకు ఎంతపని జరగాలనేది లక్ష్యంగా పెట్టుకుని ఆ మేరకు పనులు పూర్తి అయ్యాయా లేదా అనేది సమీక్షించుకోవాలని సీఎం అన్నారు. నిర్దేసించుకున్న లక్ష్యాల మేర పనులు జరగకపోతే....ఇటు అధికారులు, అటు కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం అన్నారు. అనుమతులు ఉండి, నిధుల సమస్యలేని ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖపై సచివాలయంలో సీఎం సమీక్ష మిగతా.. 2లో



# ఉన్నత శిఖరాలకు దగ్గర దారుల్లేవ్..

- కష్టపడటం ఒక్కటే మార్గం!
- జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గర దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. జేఈఈ(మెయిన్స్) - 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావు, మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్న ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో నాకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేష్ సత్కరించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది నా ఆలోచన, జాబ్ రెడీ యూత్‌ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించలనేది నా ధ్యేయమని అన్నారు.

కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం... నాలుగు నెలలు అమీర్‌పేటలో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



# గూగుల్‌తో ఒప్పందం కీలకం




- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- గూగుల్‌తో ప్రభుత్వ అవగాహన ఒప్పందం

**హైదరాబాద్, మహానాడు:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ తో ఒప్పందం చేసుకుంది.

ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలు చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది. మిగతా.. 2లో



03

మేమూ 'పింక్' బుక్ రాస్తున్నాం!



04

మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం



03

అమెరికాలో కోడిగుడ్డు.. అ'ధర'హో!



## రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి
# జేబులోకి ఇసుక ఆదాయం

- కొండల్ రెడ్డి ఇసుకమాఫియాతో రాష్ట్ర ఖజానా కు నష్టం
- ఎనిమిది వందల కోట్ల రూపాయల టార్గెట్ కోసం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు
- కొన్ని ప్రాజెక్టుల దగ్గర నీళ్లు ఖాళీ చేసి మరీ ఇసుక తరలిస్తున్నారు
- రేవంత్ వచ్చినప్పటినుంచి జరిగిన ఇసుక అమ్మకాలన్నీ బయట పెట్టాలి
- రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ దందాలపై మరిన్ని వివరాలు త్వరలోనే బయట పెడతాం
- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ ఇసుక దందా మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి కనుసన్నలో నడుస్తోందని బీఆర్ఎస్ ఆరోపించింది. కొండల్‌రెడ్డి మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||


# ఇకపై పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం

మొదటి పేజీ తరువాయి..
ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు మరియు అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చింది. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది.

ఈ పరిస్థితిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి వారు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయించారు.

ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుంది. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా:
- ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన
- భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన
- పారదర్శక నిర్వహణ విధానాల అమలు
- ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా సదుపాయాల కల్పన వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

"భక్తుల సౌకర్యం మరియు పర్యాటక శాఖ అభివృద్ధి రెండింటినీ సమానంగా పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం. త్వరలోనే ఈ సేవలు భక్తులకు అందుబాటులోకి వస్తాయి" అని డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు.




మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.




# రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి జేబులోకి ఇసుక ఆదాయం

మొదటి పేజీ తరువాయి..
ఇసుక మాఫియాతో రాష్ట్రం తన ఆదాయం కోల్పోయి, అది కొండల్‌రెడ్డి జేబుల్లోకి వెళుతోందని బీఆర్ఎస్ యువ నేత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి అకమ ఇసుక దందా వివరాలను త్వరలోనే మరిన్ని బయట పెడతామని క్రిశాంక్ వెల్లడించారు.

పంజాబ్ కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ గతంలో మంత్రి హోదాలో వచ్చి కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ఇసుక పాలసీని ప్రశంసించారు. తమ రాష్ట్రంలో కూడా ఈ పాలసిని ప్రవేశపెడతామన్నారు. రేవంత్ పాలనలో అక్రమ ఇసుక దందా పెరిగింది .రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. కేసీఆర్ హాయంలో కొత్త ఇసుక పాలసీతో ప్రతీ ఏడాది 800 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వచ్చింది.ఉమ్మడి రాష్ట్రంలో ఇసుక ఆదాయం ఏడాదికి 19 కోట్లు కూడా దాటలేదు. రాష్ట్రానికి రావాల్సిన ఇసుక ఆదాయం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి జేబు లోకి వెళ్తోంది. ఎనుముల కొండల్ రెడ్డి ఇసుకమాఫియా తో రాష్ట్ర ఖజానా కు నష్టం వాటిల్లుతోంది

ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక పేరు తో టన్నుల కొద్దీ ఇసుక ను తరలించి అమ్ముకుంటున్నారు. మేడిగడ్డ బారేజి తో పాటు కొన్ని ప్రాజెక్టుల దగ్గర నీళ్లు ఖాళీ చేసి మరీ ఇసుక ను తరలిస్తున్నారు. ఆదాయమేమో తక్కువ చేసి చూపుతున్నారు. ఇసుక అంతా ఎక్కడికి వెళ్తోంది ? లారీల అసోసియేషన్ కూడా ఓవర్ లోడింగ్ పై అభ్యంతరాలు వ్యక్తం చేశారు

సీఎం రేవంత్ రెడ్డి ఇసుక పై రివ్యూ చేస్తే అవినీతి తగ్గించడానికి అనుకున్నాం. అయితే అలాంటి చర్యలు తీసుకోకపోగా పెంచేందుకు బాటలు వేశారు. మూడు షిఫ్ట్ ల్లో ఇసుక మైనింగ్ చేయాలనీ తాజా మినరల్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు కేంద్ర ప్రభుత్వ పర్యావరణ నిబంధనలకు విరుద్ధం.

24 గంటల ఇసుక మైనింగ్ రేవంత్ రెడ్డి కుటుంబ ఆదాయం పెంచడానికే తప్ప ,రాష్ట్ర ఆదాయం పెంచడానికి కాదు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ఈ ఏడాదిలో ఐదుగురు ఎండీ లు మారారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి జరిగిన ఇసుక అమ్మకాలన్నీ బయట పెట్టాలి. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఈ అంశాన్ని లేవనెత్తుతుంది

స్పీకర్ సమక్షం లో ఇసుక రికార్డులన్నీ బయట పెట్టాలి. రేవంత్ అధికారం లోకి వచ్చాక 200 కోట్ల మేర ప్రభుత్వానికి ఇసుక ఆదాయం తగ్గింది. ఇసుక మీద ఎనిమిది వందల కోట్ల రూపాయల టార్గెట్ కోసం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. కేసీఆర్ హయం లో ఇసుక పై పదేండ్లలో 5900 కోట్ల ఆదాయం వచ్చింది. అపుడు ఉదయం 6 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకే ఇసుక మైనింగ్ జరిగేది. రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ దందాలపై మరిన్ని వివరాలు త్వరలోనే బయట పెడతాం

# అనుకున్న పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

మొదటి పేజీ తరువాయి..
నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై సిఎం సమీక్ష చేశారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తం 1379 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాల్సి ఉందని....గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు 35 మీటర్లు పూర్తి అయ్యిందని...ఇంకా 1344 మీటర్లు పూర్తి చెయ్యాల్సి ఉందని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం జరిగిందని అధికారులు చెప్పగా....పనులు వేగవంతం చేయాలని...వచ్చే సమీక్ష నాటికి ప్రోగ్రెస్ కనిపించాలని సిఎం తెలిపారు. పోలవరం కాలువల సామర్థ్యం విషయంలో మొదట ఎంత



సామర్థంతో(17500 క్యూసెక్కులు) అయితే డిజైన్ చేశారో..అంత సామర్థ్యం మేర నిర్మాణం చేపట్టాలని సిఎం సూచించారు. అనుమతులు, నిధులు ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని సిఎం సూచించారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి అవ్వాలనే లక్ష్యంతో పనులు చేయాలని ఆదేశించారు. ఏ కారణాల చేత అయినా 2027 జూన్ నాటికి ఆ పనులు పూర్తి కాకపోతే.... 2027 డిసెంబర్‌కు ఖచ్చితంగా పనులు పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి నీళ్లు విశాఖకు తీసుకువెళ్లే సమయానికి....ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా అందుబాటులోకి రావాలని...తద్వారా గోదావరి నీటి ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం లభిస్తుందనిసిఎం అన్నారు. చింతలపూడి లిఫ్ట్ పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి పనులు గాడిన పెట్టాలని సిఎం సూచించారు. వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని....ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 2014-19 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టున ప్రారంభోత్సవాలు చేసింది..దీని వల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించిన సిఎం...ఈ ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి...మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో కూడా చెప్పాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సిఎం అధికారులకు సూచించారు.

## పోలవరం-బనకచర్ల కార్పొరేషన్

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సిఎం అన్నారు. పోలవరం - బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని...దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని సిఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవల్మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్ట్‌లను మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.

## భూగర్భ జలాల పెంపు నా కల

భూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని సిఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భ జాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు....భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తు చేసి సూచనలు చేస్తుందని అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు...ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వం'సీను' ముగిసింది!

మొదటి పేజీ తరువాయి..
లాయర్లు నిద్రపోతున్నారా? చంద్రబాబు భార్యను నిండుసభలో నానా మాటలు అన్న వంశీని, చంద్రబాబును అడ్డగోలు మాటలు మాట్లాడిన కొడాలి నానిని అరెస్టు చేసి జైల్లో వేసే ధైర్యం లేకపోతే ఇక రెడ్‌బుక్ ఎందుకు? అసలు ఇందుకోసమేనా మనం ప్రభుత్వంలోకి వచ్చింది? దీనికోసమేనా మేం ఆ రాక్షసుడిపై సర్వం పణంగా పెట్టి యుద్ధం చేసింది" అంటూ, ఎల్లోవారియర్స్ శరపరంపరగా ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు.గత మూడునెలల నుంచి నెల్లూరులో అయితే సోషల్‌మీడియా వేదికగా టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి-వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి వర్గాల మధ్య పెద్ద యుద్ధమే జరుగుతోంది. వైసీపీ హయాంలో భూములు, గనులు దోచేసిన కాకాణి సంగతి తేల్చేస్తామని సోమిరెడ్డి వర్గం హెచ్చరిస్తోంది. అయితే తమ నేతను ఏమీ చేయలేరని, కాకాణిపై ఈగ వాలినా సహించేది లేదని వైసీపీ వారియర్లు సవాళ్లు విసురుతున్నారు.

తమకు కూటమి ప్రభుత్వం ఏమీ పీకలేదంటూ నేరుగానే పోస్టులు పెడుతున్న వైనం.. నెల్లూరు జిల్లా తమ్ముళ్ల రక్తం ఉడికిస్తోంది. ఎందుకంటే ఇప్పటివరకూ కాకాణిపై కూటమి సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే. పైగా వైసీపీ హయాంలో కాకాణి ఏరికోరి తెచ్చుకున్న

పార్టీపై చెలరేగిన వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకోవడం ద్వారా, వారికి శిక్షలు విధించాలన్నది పార్టీ నాయకత్వ ధోరణి. జగన్ మాదిరిగా చేస్తే జగన్‌కు-తమకు తేడా ఏమిటన్నది టీడీపీ నాయకత్వ అసలు వైఖరి. ఈ ప్రక్రియలోనే నిందితులపై చర్యలు సహజంగా ఆలస్యమవుతుంది. పైగా వీటికోసం జగన్ మాదిరిగా టీడీపీ నాయకత్వం నమ్మకమైన అధికారి, కనీసం మాజీ అధికారిని కూడా నియమించుకోలేదు. కానీ ఈ సినిమా కష్టాలు జగన్ సర్కారుకు వ్యతిరేకంగా పార్టీ జెండా మోసి, వీధుల్లో యుద్ధం చేసిన పార్టీ సైనికులకు అవసరం లేదు. జగన్ మాదిరిగా తక్షణ న్యాయం.. లేదా తక్షణ చర్యలు తీసుకున్నారా? లేదా? జగన్ మాదిరిగా చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అన్నదే వారి వాదన.

ఈ ఆశ నిరాశల ఆరాట సమయంలో.. బాబు కుటుంబాన్ని తిట్టిపోసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు, లక్షలాదిమంది పార్టీ సైనికుల్లో ఫుల్ జోష్ నింపింది. తమ కోరిక ఆలస్యమైనప్పటికీ, ఎట్టకేలకూ నెరవేరిందని ఖుషీ అవుతున్నారు. వంశీ అరెస్టు తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నారంటే.. వారి మానసిక పరిస్థితి ఏమిటన్నది స్పష్టమవుతుంది.

'మేమేమీ ప్రభుత్వంలో పదవులు కోరుకోవడం లేదు. చంద్రబాబు



పోలీసు, రెవిన్యూ అధికారులను.. ఒక సీనియర్‌మంత్రి ఏరికోరి తన నియోజకవర్గంలో నియమించుకోవటం తమ్ముళ్లకు పుండుమీద కారం చల్లినట్లుంది. వైసీపీ హయాంలో వారంతా టీడీపీ నేతలను వేధించిన వారే కావటం దానికి కారణం. తూర్పు గోదావరి జిల్లాలో కూడా ఇదే సీన్. తమను నానా రకాలుగా వేధించిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబంపై, ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని గోదావరి తమ్ముళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు.

వంశీ ఒక్కరేకాదు. వైసీపీ హయాంలో చంద్రబాబు కుటుంబం, పవన్‌పై చెలరేగి దారుణంగా మాట్లాడిన నాటి సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి, మాజీ మంత్రి కొడాలి నాని, రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి, అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, జోగి రమేష్, ద్వారంపూడి, గుడివాడ అమర్నాథ్‌ని ఇప్పటిదాకా అరెస్టు చేయని ప్రభుత్వ వైఫల్యంపై.. సోషల్‌మీడియా సైనికులు విరుచుకుపడుతూనే ఉండటం, అటు ప్రభుత్వానికి -పార్టీకీ ఇబ్బందికరంగా పరిణమించింది.

వీరిలో కొందరు ముందస్తు బెయిల్ తెచ్చుకోవడాన్ని పార్టీ సైనికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వ లాయర్లు వారిని జైలుకు పంపించడంలో విఫలమవుతున్నారని, సమర్ధులైన లాయర్లను నియమించకపోవడం వల్లనే.. పార్టీని వేధించిన వారంతా బెయిల్ తెచ్చుకుంటున్నారని, సోషల్‌మీడియా వే దికగా విరుచుకుపడుతున్నారు.

తాజాగా మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేసిన 40 మందికి పైగా వైసీపీ కార్యకర్తలకు, బెయిల్ రావడంపై తమ్ముళ్లు కారాలు మిరియాలు నూరుతున్నారు. ప్రభుత్వ లాయర్లు ఎంత సమర్ధవంతంగా ఉన్నారో, ఈ వ్యవహారం స్పష్టం చేస్తోందని విరుచుకుపడుతున్నారు. అధికారం రాగానే చంద్రబాబునాయుడు, అచ్చెన్నాయుడు, నరేంద్ర, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమల అరెస్టును మర్చిపోయారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దానితో ఈ వ్యవహారం, పార్టీ నాయకత్వానికి సహజంగానే సమస్యగా పరిణమించింది. వీటిని ఎలా పరిష్కరించాలో అర్ధం కాని పరిస్థితి.

క్షేత్రస్థాయిలో వైసీపీతో యుద్ధం చేసిన కార్యకర్తలు.. ముఖ్యంగా పార్టీ కోసం నిరంతరం పనిచేసే సోషల్‌మీడియా సైనికుల త్యాగాలతోనే కూటమి గద్దెనెక్కింది. వారిలో జగన్ జమానాలో అరెస్టయి, జైళ్లకు వెళ్లిన బాధితులూ ఉన్నారు. అందువల్ల వారి మనోభావాలను పక్కనపెట్టలేని పరిస్థితి. అలాగని జగన్ మాదిరిగా అడ్డగోలుగా వ్యవహరించి, అరెస్టులు చేయలేని పరిస్థితి.

కుటుంబాన్ని, పార్టీ నేతలను వేధించి జైలుపాలుచేసిన వారిని జైలుకు పంపించమంటున్నాం. మా కోరిక తప్పుకాదు కదా? ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఆ పనికూడా చేయకపోతే మమ్మల్ని లోకల్‌గా వైసీపీ వాళ్లు ఎందుకు కేర్ చేస్తారు? మీరు మమ్మల్ని ఏమీ పీకలేరని ఓపెన్‌గానే సవాల్ చేస్తారు కదా? మరింక మనం గెలిచి ఎవరికి ఉపయోగం? జగన్ మాదిరిగా చేయమనడం లేదు. కనీసం వాళ్లపై కేసులు పెట్టి కోర్టులకు తిప్పాలి కదా అని మాత్రమే అడుగుతున్నాం. ఇప్పుడు వంశీని అరెస్టు చేసిన వార్తతో మా ఆనందం అంతా ఇంతా కాదు. మిగిలిన వాళ్లను కూడా ఇలాగే అరెస్టు చేయమంటున్నాం" అన్న కామెంట్లు సోషల్‌మీడియాలో పెడుతున్నారు.

అయితే.. వంశీ అరెస్టు నేపథ్యంలో టీడీపీ నాయకత్వం తీసుకున్న వ్యూహాత్మక అడుగులు పరిశీలిస్తే.. పార్టీని వేధించిన ఎవరినీ విడిచిపెట్టే ఉద్దేశం లేనట్లు స్పష్టమవుతూనే ఉంది. కాకపోతే కార్యకర్తల మాదిరిగా తక్షణ చర్యలు కాకుండా.. వంశీ కేసు మాదిరిగా ఉచ్చు బిగించడం ద్వారా, వారిని దీర్ఘకాలం జైలులో ఉంచాలన్న లక్ష్యం నాయకత్వంలో కనిపిస్తోంది. అయితే దానిని కార్యకర్తలు అర్ధం చేసుకోకపోవడమే ఇబ్బందిగా ఉందని, కనీసం వంశీ కేసును చూసయినా.. పార్టీ వ్యూహాన్ని అర్ధం చేసుకుంటున్నారని ఆశిస్తున్నామని పార్టీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

"పార్టీ అధినేత కుటుంబాన్ని, పార్టీ నేతలను దూషించి జైళ్లకు పంపేందుకు కారకులైన వైసీపీ నేతలను మేం ఎందుకు వదిలేస్తాం అనుకుంటారు? కాకపోతే మనం జగన్ మాదిరిగా చేయం. న్యాయపరంగానే వారందరికీ శిక్షలు వేయిస్తాం. అప్పటిదాకా కార్యకర్తలు సంయమనంతో ఉండాలి. ఇప్పుడు మీరే చూశారు కదా వంశీని ఎలా కేసులో బిగించామో? మిగిలిన వారికీ ఆ సమయం వస్తుంది. కాకపోతే కొంత ఆలస్యం కావచ్చు. అంతమాత్రాన పార్టీని విమర్శిస్తే ఎలా? కార్యకర్తల ఆవేశం-విమర్శల వల్ల నాయకత్వం-ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. కార్యకర్తల విమర్శల వల్ల అనేక నిర్ణయాలు మార్చుకోవలసి వచ్చింది. ఇచ్చిన పోస్టింగులను కూడా రద్దు చేయాల్సి వచ్చింది. ఇలాంటి ఒత్తిళ్ల మధ్య పరిపాలన చేస్తే ఫలితాలు ఎలా వస్తాయి? మళ్లీ మనం అధికారంలోకి ఎలా వస్తామన్న ఆలోచన లేకపోతే ఎలా? అలాగని వారి త్యాగాలను తక్కువ చేయడం లేదు. కానీ పరిస్థితులను కూడా చూసుకోవాలి కదా" అని ఆ సీనియర్ నేత వ్యాఖ్యానించారు.

# గూగుల్‌తో ఒప్పందం కీలకం

మొదటి పేజీ తరువాయి..
భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది.

టీ హబ్లో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గూగుల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ




భాగస్వామ్యం పంచు కుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపు ణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్ ను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్పుట్, రెడిట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ ఓపెన్ అగ్రికల్చర్ నెట్‌వర్క్ ను ప్రారంభిస్తుంది. గూగుల్ డేటా కామన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓపెన్ డేటా యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఏఐ ఆధారిత తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానే ఉప




యోగపడుతుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ ద్వారా కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. ఈ లక్ష్య సాధనలో గూగుల్ తో ఒప్పందం కీలకంగా నిలుస్తుంది..' అన్నారు.

గూడుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కీలక రంగాలలో సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. దేశ డిజిటల్ భవిష్యత్తు పట్ల తమ సంస్థ నిబద్ధతను ఈ నిర్ణయం బలోపేతం చేస్తుందని అన్నారు. ఏఐ ఆధారిత వర్క్ ఫోర్స్ ను పెంపొందించటం, స్టార్టప్ లను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని అన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025



## కుల గణన సర్వేలో పాల్గొనని వారికి
# ఈనెల 16 - 28 మధ్య మరోసారి అవకాశం

- 42 శాతం రిజర్వేషన్లకు ఎన్నికల్లో ,విద్యా ,ఉపాధి అవకాశాల్లో చట్టబద్ధత కల్పిస్తాం
- కులాల వారిగా ఎక్కడ లెక్కలు బయటకి ఇవ్వలేదు
- బయట వస్తున్న కులాల వారి లెక్కలు పూర్తిగా తప్పు
- బీసీ సంఘాల నేతల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కుల సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇస్తూ ఈనెల 16 నుండి 28 వరకు అవకాశం ఇవ్వడం పట్ల బీసీ సంఘాల నేతలు ,మేధావులు ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో బీసీ సంఘాల నేతలు సమావేశమయ్యారు. సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంలో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో ,విద్యా ఉపాధి అవకాశాల్లో చట్టబద్ధత కల్పిస్తామని నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘాల నేతలు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుల సర్వే లో పాల్గొనని వారికి మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అంతే కాకుండా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా ఉపాధి అవకాశాల్లో చట్ట బద్ధత చేస్తామని మార్చ్ మొదటి వారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి తరువాత వెంటనే శాసన సభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత బిల్లు పెడతామని తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లి అన్ని పార్టీలను కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి దీనికి మద్దతు ఇవ్వాలని కోరుతామని పేర్కొన్నారు. బీసీ సంఘాల నేతలు , ప్రొఫెసర్లు , మేధావులు జిల్లాల పర్యటన చేసి కుల సర్వేలో పాల్గొనని వారు పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు.

ప్రస్తుతం కులాల వారిగా బయటకు వస్తున్న లెక్కలు పూర్తిగా తప్పు అని దీనిని కావాలని ప్రతిపక్షాలు తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తున్నాయని బీసీ సంఘాల నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కుల సర్వే లో పాల్గొనని వారి కోసం ఈనెల 16 లోపు ఒక టోల్ ఫ్రీ నెంబర్ వస్తుందని దానికి సమాచారం ఇస్తే ఎన్యూమరేటర్ సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. దాంతో పాటు ఎంపీడీఓ కార్యాలయాల్లో కుల సర్వే సమాచార సేకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు ఆన్లైన్ లో కూడా సమాచారాన్ని సేకరించేలా చూస్తున్నారన్నారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ తెలిపారు. బీసీ కుల గణన కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని బీసీ కులగణన పై అసెంబ్లీ లో బిల్లుపెట్టడం తో పాటు చట్ట బద్ధత కోసం కేంద్రం పెద్దలను కలిసి చర్చిస్తామన్నారు.తెలంగాణ అభివృద్ధి , సంక్షేమం కోసం తమినాడు తరహాలో తెలంగాణలోనూ రాజకీయ పార్టీలు ఏకం కావాలన్నారు.బిఆర్ఎస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ గారు తీసుకున్న బృహత్తర కార్యక్రమం బీసీ కులగణన అని రాహుల్ గాంధీ కోరిక మేరకు కులగణన సర్వేను చేపట్టి పూర్తి చేశామన్నారు. సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, మాజీ బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, జాజుల శ్రీనివాస్ గౌడ్, కార్పొరేషన్ ఛైర్మన్లు నూతి శ్రీకాంత్ గౌడ్, ఈరవత్రి అనిల్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, వినయ్ కుమార్ ,తాడురి శ్రీనివాస్ ,దాసు సురేష్, కుమార స్వామి, ప్రొఫెసర్లు మురళి మనోహర్, విశ్వేశ్వర్ , ప్రో. తిరుమల్ తదితర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# వంశీ అత్యుత్సాహమే పార్టీ కొంప ముంచిందా?

- ఫిర్యాదుదారుని కిడ్నాప్ చేయాలన్న సలహా ఇచ్చిందెవరు?
- వంశీ ఓవరాక్షన్‌తో దక్కని కనీస సానుభూతి
- వంశీ తొందరపడ్డారని వైసీపీ పెద్దల అసహనం
- పోలీసులపైనే కుట్రలు చేస్తే చూస్తూ ఉరుకుంటారా?

(వాసు)



ఫిర్యాదుదారును బెదిరించి వెనక్కి తీసుకునేలా చేసే విషయంలో గన్నవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ తర్వాత జరిగే పరిణామాలను ఏ మాత్రం అంచనా వేయకుండా తొందరపాటుతో చేసిన పనిపై వైసీపీ పెద్దలు అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది.

అసలు అలాంటి ఆలోచన ఏ చెట్టు కిందప్లీడర్ కూడా ఇవ్వడని, వంశీకి ఆ ఆలోచన ఎందుకు వచ్చింది. ఎందుకు ఎగ్జిక్యూట్ చేశారన్నది వైసీపీ పెద్దలకు కూడా అంతుబట్టడం లేదు.

వల్లభనేని వంశీ టీడీపీ హిట్ లిస్టులో ఉంటారు. ఆ విషయం ఆయనకు కూడా బాగా తెలుసు. అలాంటప్పుడు నేరుగా ప్రభుత్వం, పోలీసులపైనే కుట్రలు చేస్తే చూస్తూ ఉరుకుంటారా? ఇంత చిన్న లాజిక్ వంశీ ఎలా మిస్సయ్యాడని వారు విస్మయానికి గురవు తున్నారు. వంశీపై ఉన్న నెగెటివిటీ.. ఆయన మాట్లాడిన బూతులు.. చేసిన చేష్టల కారణంగా.. అరెస్టు విషయంలో కనీస సానుభూతి కూడా రాదు. ఇప్పటి వరకూ అరెస్టు చేయకపోవడం చేతకానితనమన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. వంశీ అత్యుత్సాహంతో ఓ పెద్ద తప్పు చేశారు. అది ఆయనను ఎంత కాలం వెంటాడుతుందో చెప్పడం కష్టమని లాయర్లు కూడా చెబుతున్నారు.

# డీజీపీ తీరు అత్యంత దారుణం

- రాజకీయ కక్షలకు పోలీస్ యంత్రాంగాన్ని వాడుతున్నారు
- చట్టాలను అపహాస్యం చేసేలా పోలీసుల తీరు
- ప్రజాప్రతినిధుల వినతిపత్రం తీసుకునే సమయం కూడా డీజీపీకి లేదా?
- చంద్రబాబు వత్తిడితోనే వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్
- 24 గంటల్లో ఆయనను న్యాయమూర్తి ముందు హాజరుపరచాలి
- అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసులు బనాయించారు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం



**అమరావతి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసుల నమోదుపై డీజీపీ ని కలిసేందుకు ప్రయత్నించిన సందర్భంగా ఆయన వ్యవహరించిన తీరు అత్యంత దారుణంగా ఉందని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.

మంగళగిరి డీజీపీ కార్యాలయం వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా చట్టాలను పరిరక్షించేందుకు పనిచేయాలే తప్ప రాజకీయ కక్షలకు పోలీస్ యంత్రాంగం సహకరిస్తుంటే ఉపేక్షించడం దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమై పోతోందని, రాజకీయ కక్షలకు పావులుగా మారిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ గత రెండు రోజుల కిందట మేజిస్ట్రేట్ ముందు హాజరై తాను ఎటువంటి ఫిర్యాదు చేయలేదని, సాక్షి సంతకం పేరుతో తనతో సంతకం చేయించుకుని వంశీపై తప్పుడు ఫిర్యాదు నమోదు చేశారంటూ వాగ్మూలం ఇచ్చారు. దీనితో టీడీపీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తాము దొంగకేసు పెట్టించామనే విషయం బయటపడిందని గ్రహించింది.

ఎస్సీ అయిన సత్యవర్ధన్ తో వల్లభనేని వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించేందుకు టీడీపీ చేసిన కుట్ర కూడా వెల్లడయ్యింది. ఈ కేసులో చంద్రబాబు, లోకేష్ లు చేసిన కుతంత్రాలు బట్టబయలు అయ్యాయి. దీనితో రంగంలోకి దిగిన చంద్రబాబు, లోకేష్ లు సత్యవర్ధన్ సోదరుడితో సత్యవర్ధన్ ను వల్లభనేని వంశీ కిడ్నాప్ చేశారని, అతడిని బెదిరించి మేజిస్ట్రేట్ ముందు తప్పుడు వాంగ్మూలం ఇప్పించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేయించారు.

ఈ కేసులో వల్లభనేని వంశీని పోలీసులు క్షణాల్లో అరెస్ట్ చేశారు. ఇంత కన్నా దారుణం ఎక్కడైనా ఉందా? తెలుగుదేశం నుంచి వైయస్ఆర్ సీపీలో చేరి గత ఎన్నికల్లో పోటీ చేయడం, తెలుగుదేశం పార్టీపై రాజకీయ విమర్శలు చేశారని వల్లభనేని వంశీపై చంద్రబాబు, లోకేష్ లు కక్షకట్టారు. కొన్ని సందర్భాల్లో వంశీని ఎలిమినేట్ చేసేందుకు కూడా ప్రయత్నించారు. అనేక తప్పుడు కేసులపై వంశీ న్యాయస్థానాల నుంచి బెయిల్ తెచ్చుకున్నారు.

నిన్న గుట్టు చప్పుడు కాకుండా నమోదు చేసిన కేసును కనీసం ఆన్ లైన్ కూడా చేయకుండానే తెల్లవారుజామున వంశీని పోలీసులు అరెస్ట్ చేశారంటే దీని వెనుక ఎటువంటి రాజకీయ వత్తిళ్లు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు, తెలుగుదేశం నేతలు కుమ్మక్కై వంశీని అరెస్ట్ చేశారు. కనీసం వంశీని కలిసేందుకు ఆయన సతీమణికి, చివరికి న్యాయవాదులకు కూడా అనుమతి ఇవ్వలేదు. పోలీసులు ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం దారుణం.

దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి నిన్న ఒక వివాహానికి హాజరయ్యారు. ఈ సమయంలో ఆయన కారు డ్రైవర్ పై టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని అసభ్య పదజాలంతో దూషించారు. అదే చింతమనేని ఈ రోజు అబ్బయ్య చౌదరిపైనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతటి అన్యాయం ఎక్కడైనా ఉంటుందా?

మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. ఇతర సీనియర్ నాయకులతో కలిసి డీజీపీని కలిసేందుకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్ళాం. అరగంట సేపు మమ్మల్ని కూర్చోబెట్టి, తరువాత డీజీపీ వెళ్ళిపోయారు అని పేషీ సిబ్బంది చెప్పారు. ఇదేనా శాసనమండలి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులకు డీజీపీ ఇచ్చే గౌరవం?

## అమెరికాలో కోడిగుడ్డు..
# అ'ధర'హో!

- రెస్టారెంట్లలో 50 శాతం అదనపు ధరలు
- 15 శాతం పెరిగిన కోడిగుడ్డు ధరలు
- స్టోర్లలో నో స్టాక్ బోర్డులు
- కోళ్ల ఉత్పత్తి పడిపోవడమే కారణమట
- ఫాఫం అమెరికన్లు..



ఒకవైపు ఇండియాలో బర్డ్‌ఫ్లూ భయంతో కోళ్ల ధర ధామ్మని పడిపోతే.. మరోవైపు అందుకు విరుద్ధంగా, అమెరికాలో ఇప్పుడు కోడిగుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. 15 శాతం అదనపు ధర చెల్లిస్తేగానీ కోడి కూయడం లేదట. చివరాఖరకు స్టోర్లలో కూడా 'కోడిగుడ్లు స్టాక్ లేదు. సారీ బ్రో.. పొమ్మంటున్నార'ట! దీనికంతటికీ కారణం అకకడ కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడమేనట. ఆ గత్తర కారణంగా.. గుడ్లతో తయారచేసే ప్రతి ఫుడ్డుపై రెస్టారెంట్లు 15 శాతం రేట్లు పెంచి వడ్డిస్తున్నారట. దీనితో కోడిగుడ్లతో బతికేద్దామనుకునే వారికి ఇది బ్యాడ్‌న్యూస్‌గా మారింది. కోడిగుడ్ల ధర 45 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకుందని సమాచారం. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ధరలు 15 శాతం పెరిగాయని, రానున్న రోజుల్లో మరో 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కొన్ని స్టోర్లలో కొనుగోలుదారులకు ఒక్కొక్కరికి రెండు లేదా మూడు కోడిగుడ్ల ట్రేలను మాత్రమే విక్రయిస్తున్నారు. రెస్టారెంట్లు గుడ్డుతో చేసే వంటకాలపై 50 శాతం అదనపు ఛార్జీ విధిస్తున్నాయి.

గత ఏడాది జనవరిలో ఒక కోడిగుడ్డు ధర 2.52 డాలర్లు ఉండగా, డిసెంబర్ నాటికి అది 4.15 డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఆ ధర 7.34 డాలర్లకు చేరుకుందని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గుడ్ల ఉత్పత్తి తగ్గడంతో ధరలు పెరుగు తున్నాయి. దీంతో వినియోగదారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు
# అన్యాయం అబద్ధం

- విభజన నాటికి మిగులు బడ్జెట్‌లో తెలంగాణ
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, పసుపు బోర్డు ఇచ్చింది మేమే
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడి



**న్యూఢిల్లీ:** బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కొట్టిపారేశారు. విభజన నాటికి మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ, ఆ తర్వాతనే అప్పుల పాలయిందని గణాంకాలతో ఎదురుదాడి చేశారు. రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు.

విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని స్పష్టం చేశారు. ఇందిరా గాంధీ తెలంగాణలోని మెదక్ నుండి పోటీ చేసి గెలిచారని, కానీ అక్కడ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. సమ్మక్క సారక్క, రామగుండం ప్లాంట్, పసుపు బోర్డు తెలంగాణకు ప్రాధాన్యతాంశాలని ఆమె పేర్కొన్నారు. పసుపు బోర్డును ఇచ్చింది ప్రధాని మోదీయే అని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని నిర్మలాసీతారామన్ వెల్లడించారు.

# గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టండి

- ఉద్యోగ కల్పన కేంద్రాలుగా స్టడీ సెంటర్లో ఉండాలి
- బీసీ సంక్షేమ, రవాణా శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్:** అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్ల, గురుకులాల అద్దె బకాయిలు వీడు వెంటనే చెల్లిస్తాం, ప్రతిపాదనలు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో మరమ్మతులు చేపట్టాలి, కిటికీలు, ప్రధాన ద్వారాలు కూడా దోమతెరలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయిస్తామని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్లు తెలిపారు. బీసీ స్టడీ సెంటర్లు ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్ను అనుసరించి స్టడీ సెంటర్లలో కోచింగ్ నిర్వహించాలని కోరారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షల పైన దృష్టి సారించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశం పెట్టడం మూలంగా ఉపాధి లభించే అవకాశం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. రెగ్యులర్ కోర్స్‌తో పాటు ఒక కోర్స్ ఒకేషనల్ కోర్సులకు కేటాయించాలని.. అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు.

ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు.. వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులు.. నిర్వహణ, ఆదాయ వనరులపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఆర్టీసీ ఎండి సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మేమూ 'పింక్' బుక్ రాస్తున్నాం!

- పింక్ బుక్ మెయింటైన్ చేస్తున్నాం.. ఇంతకింత చెల్లిస్తాం
- లెక్కలు ఎలా రాయాలో మాకు తెలుసు... మీ లెక్కలు తీస్తాం
- మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తాం
- బీసీ రిజర్వేషన్ పెంపు ఆచరణ సాధ్యంకావాలి
- జనగామ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

**జనగామ:** అక్రమ కేసులతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తుండడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. "మేము పింక్ బుక్ మెయింటైన్ చేస్తున్నాం. అందులో అన్నీ రాసుకుంటాం. ఇంతకింత తిరిగి చెల్లిస్తాం. లెక్కలు ఎలా రాయాలో మాకు తెలుసు. మీ లెక్కలన్నీ తీస్తాం. అన్నింటినీ మేం అధికారంలోకి వచ్చాక తిరిగి చెల్లిస్తాం" అని కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా హెచ్చరించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ వేధింపులకు గులాబీ సైనికులు భయపడబోరని తేల్చిచెప్పారు.

గురువారం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం టీ రాజయ్యతో కలిసి ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. అంతకు ముందు పెంబర్తిలోనూ విలేకరులతో మాట్లాడారు.


ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారని, పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారని, కానీ తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసమని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడానికి శాసన సభలో బిల్లు ప్రవేశపెడుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక డిమాండ్ చేశారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదని, దాన్నిఆచరణ సాధ్యం అయ్యేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు ఒక్క బిల్లు కాకుండా మూడు వేర్వేరు బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభా 46 శాతం ఉందని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో విద్యా రంగంలో ఆ వర్గానికి 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు పెట్టాలని, ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు మరొక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక బిల్లును పెట్టాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు చేసిన ఉద్యమాలకు దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడుతామని ప్రకటించిందని, ఇది బీసీలందరి విజయమని, ఇది తొలి విజయం మాత్రమేనని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ ధోకేబాజ్ పార్టీ అని, మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటు అని అన్నారు.

బిల్లును ఆమోదించిన మరుసటినాడే దానికి సంబంధించిన



నోటిఫికేషన్ జారీ చేస్తేనే ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయని, కానీ జాప్యం చేసి ఇతరులు కోర్టుకు వెళ్లడానికి అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్లు నిర్దిష్టమైన సమాచారం ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి ఎత్తుగడలు వేస్తే సహించబోమని, బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెబుతారని హెచ్చిరంచారు.

మళ్లీ కుల సర్వేకు అవకాశం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, కానీ 15 రోజుల కాకుండా నెల రోజుల పాటు సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో 60 శాతం మంది తమ ఇళ్లకు సర్వే చేసే వారు రాలేదని అంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉందని చెప్పారు.

ఈ రీత్యా రీ సర్వేపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని, టోల్ ఫ్రీ నెంబరును విస్రృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి బొమ్మలు కాకుండా బీసీలకు ప్రయోజనం కలిగేలా ప్రచారం చేయాలని సూచన చేశారు.

కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి.. నిధులు పారాయని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం గ్రామాలకు నీళు, నిధులు రావడం లేదని తెలిపారు. 95 పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అని విరుచుకుపడ్డారు. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని విమర్శించారు. స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు.

అవకాశవాదం కోసమే స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి పార్టీ మారారని, కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిందని, న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని, కాబట్టి పార్టీ ఫిరాయింపులపై



బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముందని వివరించారు. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఇచ్చినహామీ ప్రకారం నెలకు రూ.2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వేధిస్తోందని, కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్‌లు మాయమయ్యాయని ఎండగట్టారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని మండిపడ్డారు. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందని, ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు బుద్ధిచెబతారని అన్నారు.

విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని, ఫీజు రియింబర్స్ మెంట్ చేయకుండా విద్యార్థులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని అన్నారు. రైతు భరోసా పేరిట రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని, రుణమాఫీ అందరికీ కాలేదు.. కానీ పూర్తయిందని ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్తున్నారని విమర్శించారు. జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత.. పెంబర్తిలో హస్తకళాకారుల సొసైటీ సభ్యులను కలిసి వారి సమస్యలను, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలిఘటించారు. ప్రముఖ మహమ్మాయి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. స్థానిక మహిళలతో కవిత ముచ్చటించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||


## ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయం

# కేశవ కుంజ్ సిద్ధం!

పునర్నిర్మించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఢిల్లీలోని ప్రధాన కార్యాలయం –కేశవ్ కుంజ్' ఈ నెలలోనే శివాజీ జయంతి రోజైన 19న గృహప్రవేశంకు సిద్ధంగా ఉంది.

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేశవ్ కుంజ్ కాంప్లెక్స్‌ను సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ నిర్వహిస్తారు. సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబలే నేతృత్వంలో ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి.

4 ఎకరాల స్థలంలో 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎత్తైన కాంప్లెక్స్‌లో మూడు ఎత్తైన భవనాలు, నివాస గృహాలు, 8,500 పుస్తకాలతో కూడిన లైబ్రరీ, ఐదు పడకల ఆసుపత్రి ఉన్నాయి.

ఢిల్లీలోని ఝూన్డేన్వాలా సమీపంలోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంకు తొలుత 1939లో పునాది వేసారు. మొదటి అంతస్తు నిర్మాణం 1969లో జరగగా, ఆ తర్వాత 1980లో రెండవ అంతస్తు నిర్మించారు. ఇప్పుడు,

50 సంవత్సరాల తర్వాత, సంస్థ ఈ అత్యాధునిక సౌకర్యాలతో ఈ భవన నిర్మాణం చేపట్టింది. కొత్త కార్యాలయ భవనంకు 2016 ఆగస్టులో, డా. భగవత్ కేశవ్ పునాది రాయి వేశారు. సాధన, ప్రేరణ, అర్చన అనే మూడు ఎత్తైన టవర్లు ఉన్నాయి.

అత్యాధునిక నిర్మాణాన్ని రూపొందించడానికి గుజరాత్‌కు చెందిన ఆర్కిటెక్ట్ అనుప్ దూబేను ఎంపిక చేశారు. ఈ భవనం గుజరాత్, రాజస్థానీ, సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలుల మిశ్రమాన్ని ప్రతిబింబిస్తుంది.

సంఘ సాధారణ జీవన విధానం, సాంస్కృతిక వారసత్వ తత్వం, పర్యావరణ సానుకూలతలు ప్రతీకగా, భద్రత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మించారు. ఈ భవన నిర్మాణంకోసం సుమారు 75 వేలమంది స్వయంసేవకులు రూ 150 కోట్ల మేరకు విరాళాలుగా సమకూర్చారు. ఈ కార్యాలయంలో 300 గదులు, మూడు పెద్ద ఆడిటోరియంలు ఉన్నాయి.

అశోక్ సింఘాల్ ఆడిటోరియం 463 సీట్లలో, రెండవ హాల్ 650 మందికి, మూడవ హాల్ 250 మందికు వీలుగా ఏర్పాట్లు చేశారు. 270 వాహనాలకు పార్కింగ్ స్థలం సమకూర్చారు. మీడియా సమావేశాల కోసం ఎల్ ఈ డి స్క్రీన్‌లతో కూడిన ఆధునిక ప్రెస్ కాన్ఫరెన్స్ గది కూడా ఈ సౌకర్యంలో ఉంది.

కేశవ్ కుంజ్ భవన నిర్మాణంలో మూడు ఎత్తైన టవర్లు ఉన్నాయి. ప్రతి టవర్ లో 12 అంతస్తులు ఉన్నాయి.



**1. సాధన టవర్:** పరిపాలనా కార్యాలయాలతో ప్రాంత కార్యాలయంగా పనిచేస్తుంది. పదవ అంతస్తులో 8,500 పుస్తకాలతో కూడిన డిజిటల్ ఆర్కైవ్‌లతో కూడిన గ్రంధాలయం ఉంది. ఇది ప్రజలకు అందుబాటులో ఉంటుంది. భారత్ ప్రకాశన్, సురుచి ప్రకాశన్, పాంచజన్య, ఆర్గనైజర్ వంటి సంఘ్ ప్రచురణల కార్యాలయాలు ఉన్నాయి.

**2. ప్రేరణ టవర్:** పర్యటనలు జరిగే ముఖ్యమైన కార్యకర్తల కోసం నివాసాన్ని ఏర్పాటు చేశారు. వారికి వసతి, కార్యస్థలాన్ని అందిస్తుంది. తొమ్మిదవ అంతస్తులో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హాల్ ఉంది. సర్ సంఘచాలక్ డా. మోహన్ భగవత్, సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబెల్ లతో సహా ప్రముఖులంతా దేశ రాజధానిని సందర్శించినప్పుడల్లా ఈ భవనంలో బస చేస్తారు.

**3. అర్చన టవర్:** ఇతర నగరాల నుండి సహాయక సిబ్బంది,సందర్శకుల కోసం కేటాయించారు. వారి బస కోసం 80 గదులు ఉన్నాయి. క్రింది అంతస్థులో ఒక క్లినిక్, నివాసితులు, సందర్శకులకు సేవ చేయడానికి ఐదు పడకల ఆసుపత్రి ఉన్నాయి. భోజనాలయంలో ఒకేసారి 80 మంది కూర్చునే సామర్థ్యం ఉంది.

అటవీ నిర్మూలనను తగ్గించడానికి కలపకు బదులుగా గ్రానైట్ కిటికీ, తలుపు ఫ్రేమ్‌లను ఉపయోగించారు. ముఖ్యమైన మురుగునీటి శుద్ధి వ్యవస్థ (ఎస్ టి పి) వ్యర్థాలను అంతర్గతంగా శుద్ధి చేస్తుంది. బాహ్య ఉత్సర్గాన్ని నివారిస్తుంది. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడానికి 140 కె డబ్ల్యు సౌర ఫలకాలను ఏర్పాటు చేశారు. భద్రత దృష్ట్యా మొత్తం భవన సముదాయం సీసీటీవి పర్యవేక్షణలో ఉంటుంది. సిఐఎస్ఎఫ్ సిబ్బంది భద్రతా వ్యవహారాలను పర్యవేక్షిస్తుంటారు.

**(నిజంటుడే సౌజన్యంతో)**

# ఫిబ్రవరి 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, మహానాడు:

ఈనెల 19 వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రకార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.



రామారావును ఆదేశించారు. అధినేత ఆదేశాలమేరకు...ఈనెల 19 వ తేదీన మధ్యాహ్నం 1 గంటనుండి హైద్రాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనున్నది. అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్థుత మరియు మాజీ... ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు...పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలతో కూడిన విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు.

ఈ నెల 19న నిర్వహించే ప్రత్యేక సమావేశంలో, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నామని కెటిఆర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగున్నది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పై సమగ్ర చర్చ జరగనున్నది.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో చర్చించనున్నారని కేటిఆర్ తెలిపారు.

సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ ఖశ్చితంగా హాజరుకావాలని కెటిఆర్ స్పష్టం చేశారు.

# మార్చి 12న భూమి మీదికి సునీత విలియమ్స్?

**(వాసు)**

అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ గత ఎనిమిది నెలలుగా ISSలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. నాసా ఇప్పుడు ఆమెతో పాటు తన తోటి వ్యోమగాములను సురక్షి తంగా భూమికి తీసుకు వచ్చే దిశగా చర్యలు ముమ్మరం చేసింది.

ఇందుకోసం ఈ అమెరికా అంతరిక్ష సంస్థ ఎలోన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ సహాయం తీసుకుంటోంది. క్రూ రొటేషన్ పేరుతో నాసా ఈ క్రూ-10 మిషన్ ప్రయో గించనుంది. ఈ నేపథ్యంలో నాసా, స్పేస్‌ఎక్స్ సంస్థలు క్రూ-10ని పంపించేందుకు పాత అంతరిక్ష నౌకను ఉపయోగించాలని నిర్ణయించాయి.

అయితే ఇంతకు ముందు ఈ రెస్క్యూ మిషన్ కోసం కొత్త స్పేస్ క్రాఫ్టు ఉపయో గించాలని ప్లాన్ చేశాయి. ప్లాన్ను మార్చుకున్న నాసా అండ్ స్పేస్‌ఎక్స్:నాసా వెబ్‌సైట్ నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం.. ఈ మిషన్ కోసం క్రూ-10ని మార్చి 12, 2025న ప్రయోగించొచ్చు. అయితే నాసా ఈ తేదీని కూడా మార్చే అవకాశం ఉంది. ఇది ఈ మిషన్ ప్రిపరేషన్స్, ఫ్లైట్ రెడీనెస్ ప్రాసెస్ పూర్తి చేయడంపై ఆధారపడి ఉంటుంది.

క్రూ-10తో కొన్ని రోజుల హ్యాండోవర్ పీరియడ్ను పూర్తి చేసిన తర్వాత క్రూ-9 ద్వారా ఈ వ్యోమగాములు తిరిగి భూమికి చేరనున్నారు. హ్యాండోవర్ పీరియడ్లో అంటే క్రూ-10 టీమ్ %xూూ%కి చేరుకున్న తర్వాత ఇప్పటికే అక్కడ ఉన్న సిబ్బంది నుంచి తమ పని గురించి సమాచారాన్ని పొందుతుంది.

ఇవన్నీ అనుకున్నట్లుగానే సవ్యంగా జరిగితే ఇద్దరు సిబ్బంది మధ్య సేఫ్ ట్రాన్సిషన్ జరుగుతుం ది.పాత ప్రణాళిక ఇదే!: సునీతా విలియమ్స్‌ను తిరిగి తీసుకురావడానికి నాసా, స్పేస్‌ఎక్స్ పాత ప్రణాళిక ప్రకారం..

క్రూ-10 కోసం కొత్త డ్రాగన్ స్పేస్ క్రాఫ్టు లాంఛ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడు స్పేస్‌ఎక్స్ ఈ మిషన్ కోసం "ఎండ్యూ రెన్స్" అనే పాత డ్రాగన్‌ని పంపాలని నిర్ణయించు కుంది.

అయితే కొత్త డ్రాగన్ స్పేస్క్రాఫ్ట్ ప్రయోగానికి సిద్ధం చేసేందుకు మరింత సమయం పడుతుందని, అందుకే పాత వ్యోమనౌకను ప్రయోగించాలని నిర్ణయం తీసుకున్నట్లు నాసా తెలిపింది.

ప్రణాళికలో ఈ మార్పుతో సునీతా విలియమ్స్, ఆమె తోటి వ్యోమగాములను త్వరగా భూమికి తీసుకు రావచ్చని అమెరికా అంతరిక్ష సంస్థ భావిస్తోంది. ఇకపోతే ఈ "ఎండ్యూరెన్స్" డ్రాగన్ వ్యోమ నౌక ఇప్పటి వరకు మొత్తం 3 సార్లు అంటే క్రూ-3, క్రూ-5, క్రూ-7 మిషన్లలో ISSకి వెళ్లింది.

ఇప్పుడు నాలుగోసారి ఈ స్పేస్‌క్రాఫ్ట్ క్రూ-10తో ప్రయాణించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆపరేషన్ కోసం నలుగురు



వ్యోమ గాములను సిద్ధం చేసింది,క్రూ-10 మిషన్

కమాండర్ (1) NASA ఆస్ట్రోనాట్ అన్నే

పైలట్ : NASA ఆస్ట్రోనాట్ నికోల్ అయర్స్మిషన్

స్పెషలిస్ట్:జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్

ఏజెన్సీ జాక్సా,కి చెందిన టకుయా ఒనిషి,రష్యా అంతరిక్ష సంస్థ రోస్కో స్మోస్‌కు చెందిన కిరిల్ పెస్కోవ్.

క్రూ-10 ISSకు చేరుకున్న తర్వాత క్రూ-9లో నాసాకు చెందిన నిక్ హైగ్, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ గోర్బునోవ్ భూమికి తిరిగి రానున్నారు.

అయితే క్రూ-10 మిషన్‌ను మార్చి 12న ప్రయోగిస్తే అదే నెల చివరిలోగా సునీతా విలియమ్స్‌తో సహా ISSలో చిక్కుకున్న వ్యోమగాము లందరూ భూమికి తిరిగి వస్తారు.

## మతపరమైన రిజర్వేషన్లకు


# బీజేపీ వ్యతిరేకం

- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు
- బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్సే.
- మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, మహానాడు:

మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం బీసీ జాబితాలో ముస్లింలను చేర్చిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర?త్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదని తేటతెల్లమైంది.

బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల, బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే.ఇచ్చిన మాట తప్పుతూ



బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్సే.. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా? 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా? ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా? రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా? గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా? ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదు....

# రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

- వైమానిక రంగానికి ప్రోత్సాహం
- ఆక్రమణకు గురవుతున్న ఆర్ అండ్ బి ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టండి
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రహదారుల నిర్మాణం చేపట్టండి
- నిధుల కొరత లేదు.. పనులు పూర్తవుతున్న కొద్ది కేటాయింపులు చేస్తాం
- ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్, మహానాడు:

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సంవత్సరం పలు అంశాలు చర్చించారు.

రీజినల్ రింగ్ రోడ్డు డిపిఆర్, 3D డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయండి, నిధుల కొరత లేదని వారు తెలిపారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించండి, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు.

హైబ్రిడ్ యాన్యూటీ హెడ్ రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వివిధ పనులపై ప్రతిరోజు వేలాదిమంది జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు వివిధ పనుల కోసం వస్తుంటారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చాం, గత పది సంవత్సరాలు పాలించిన వారు ఈ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్ & బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆదాయ పన్ను బిల్లు - కీలక మార్పులు ఇవే

**న్యూఢిల్లీ:** ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు.ఈ కొత్త చట్టం 6 దశాబ్దాల నాటి ఆదాయ పన్ను చట్టాన్ని భర్తీ చేస్తుంది.

**బిల్లు 2025:** ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఈ రోజు (గురువారం, 13 ఫిబ్రవరి 2025) లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. దీనికిముందు, 07 ఫిబ్రవరి 2025న, కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లును ఆమోదించింది. కొత్త ఆదాయ పన్ను బిల్లు, ప్రస్తుతం ఉన్న దాదాపు 60 ఏళ్ల నాటి ఆదాయ పన్ను చట్టం 1961 స్థానంలో మనుగడలోకి వస్తుంది. పన్ను వ్యవస్థను సరళంగా, పారదర్శకంగా & మరింత ప్రభావవంతంగా మార్చడం కొత్త బిల్లు ఉద్దేశం.

### కొత్త ఆదాయ పన్ను బిల్లులోని ప్రతిపాదిత సంస్కరణలు

'పన్ను సంవత్సరం' వాడకం: కొత్త బిల్లు 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'పన్ను సంవత్సరం' పదాలను తీసుకొస్తుంది. పన్ను సంవత్సరం ఏప్రిల్ 01 నుంచి మార్చి 31 వరకు, 12 నెలల కాలం ఉంటుంది.

**కొత్త వ్యాపారాలకు పన్ను సంవత్సరం:** కొత్త వ్యాపారం లేదా వృత్తిని ప్రారంభించినట్లయితే, దాని పన్ను సంవత్సరం ఆ రోజు నుంచి ప్రారంభమై అదే ఆర్థిక సంవత్సరం చివరిలో ముగుస్తుంది.

**మెరుగైన చట్టపరమైన భాష:** కొత్త బిల్లు చట్టపరమైన పదాలను సరళీకరించింది, పెద్ద వాక్యాలను కుదించింది & సామాన్యులు కూడా అర్థం చేసుకునేలా మార్చింది.

**పేజీలు కుదింపు:** ప్రస్తుత చట్టంలో ఉన్న 823 పేజీలకు బదులుగా, కొత్త ఆదాయ పన్ను బిల్లును 622 పేజీలలో తయారు చేశారు.

**ఛాప్టర్లు & సెక్షన్లలో పెరుగుదల:** బిల్లులోని అధ్యాయాల సంఖ్య ప్రస్తుత చట్టం & కొత్త బిల్లులో 23గానే ఉంది. కానీ, సెక్షన్ల సంఖ్య 298 నుంచి 536కి పెరిగింది.

**షెడ్యూళ్లలో పెరుగుదల:** షెడ్యూల్‌ల సంఖ్య ప్రస్తుత చట్టంలో 14 ఉంటే, బిల్లులో 16కు పెరిగింది.

**సంక్లిష్ట నిబంధనలు:** పాత చట్టంలో ఉన్న సంక్లిష్ట వివరణలు & నిబంధనలను కొత్త బిల్లులో తొలగించారు. దీనివల్ల, వాటిని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

**వర్చువల్ డిజిటల్ ఆస్తులపై కఠినమైన నియమాలు:** క్రిప్టో కరెన్సీల వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తులను ఇప్పుడు నాన్ వెల్లడించని ఆదాయం కింద పరిగణిస్తారు.

**పన్ను ఎగవేతను అరికట్టడానికి చర్యలు:** పారదర్శకతను పెంచడానికి & పన్ను ఎగవేతను అరికట్టడానికి డిజిటల్ లావాదేవీలు, క్రిప్టో ఆస్తులపై కఠినమైన నిబంధనలు అమలు చేస్తారు.

**పన్ను చెల్లింపుదారుల చార్టర్:** కొత్త బిల్లులో పన్ను చెల్లింపుదారుల చార్టర్ కూడా ఉంది. ఇది, పన్ను చెల్లింపుదారుల హక్కులను కాపాడు తుంది, పన్ను పరిపాలనను పారదర్శకంగా చేస్తుంది.



### కొత్త ఆదాయ పన్ను బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారు?

ప్రస్తుత ఆదాయ పన్ను చట్టం 1961లో అమలులోకి వచ్చింది. ఇది ఆరు దశాబ్దాల నాటిది కావడం వల్ల సాంకేతికంగా సంక్లిష్టంగా & ఆచరణాత్మకంగా ఇబ్బందికరంగా మారింది. దీనిలో కాలానుగుణంగా మార్పులు చేసినప్పటికీ, అది నేటి డిజిటల్ & ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పూర్తి అనుకూలంగా లేదు. కాలక్రమేణా భారత ఆర్థిక వ్యవస్థలో అనేక ప్రధాన మార్పులు వచ్చాయి, కానీ పన్ను వ్యవస్థలో ఇప్పటికీ పాత నిర్మాణమే ఉంది. ఈ కారణంగా, పన్ను చెల్లింపుదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి, సమ్మతి ప్రక్రియను సులభంగా మార్చడానికి భారత ప్రభుత్వం కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది.

### పాత చట్టంలోని సమస్యలు

సంక్లిష్టమైన పన్ను నియమాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.పన్ను రిటర్నులను దాఖలు చేయడంలో & పాటించడంలో పరిపాలనాపరమైన ఇబ్బందులు పెరిగాయి.పన్ను వివాదాల పరిష్కారం చాలా నెమ్మదిగా, సంక్లిష్టంగా ఉంది.డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా సరైన నిబంధనలు లేవు.

### కొత్త పన్ను చట్టం వల్ల సామాన్యులకు ప్రయోజనం ఏంటి?

2025 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను శ్లాబులను ప్రకటించారు, రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి మినహాయింపు ఇచ్చారు. ఇది, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం ఇస్తుంది. దీంతో పాటు, పన్ను దాఖలు సులభతరం అవుతుంది, కాగితపు పని తగ్గుతుంది, ఆన్‌లైన్ టాక్స్ రిటర్న్ దాఖలుకు ప్రోత్సాహం పెరుగుతుంది. కొత్త పరిష్కార యంత్రాంగం పన్ను వివాదాలను త్వరగా పరిష్కరిస్తుంది. కొత్త చట్టం అమల్లోకి వస్తే, డిజిటల్ చెల్లింపులు & వ్యాపారాలకు మరింత ప్రోత్సహం లభిస్తుంది.

# బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**అమరావతి:** రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యుత్ శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు. బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో గురువారం సచివాలయంలో మంత్రి గొట్టిపాటి సమావేశం అయ్యారు.

ఈ క్రమంలో అత్యంత కీలకమైన విద్యుత్ శాఖకు కేటాయింపుల పరంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యుత్ శాఖ అనుబంధ విభాగాలకు సంబంధించిన కేటాయింపుల ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. మేనిఫెస్టో హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కేటాయింపులు జరగాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, ఆర్థిక శాఖకు సంబంధించిన పలువురు అధికారులు పాల్గొన్నారు.



5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025

## రోడ్డు ప్రమాద బాధితునికి మంత్రి సాయం

**నూజివీడు, మహానాడు:** నూజివీడు పట్టణ ఎంఆర్ అప్పారావు కాలనీ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం సంభవించింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బి.చిన్నారావు ప్రమాదానికి గురై అక్కడి పడివున్నాడు. అదే సమయంలో చాట్రాయి మండలం పర్యటనకు రోడ్డు మార్గంలో వెళు తున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ సంఘటనను చూసి, కాన్వాయ్‌ని నిలివేశారు. చిన్నారావును పరామర్శించారు. అతని వాహనానికి పూర్తిగా మరమ్మతులు చేసి, క్షేమంగా తన ఇంటికి పంపించాలని టీడీపీ స్థానిక నేత చందును కోరారు. ఈ సాయానికి బాధితుడు చిన్నారావు కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారావుది రావిచర్ల గ్రామం.

## దవాఖానలకు తాళం వేసే దుస్థితి వస్తే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు?

- పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానల్లో ఎందుకు ఓపీ పడిపోయింది?
- పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఫైఫల్యంపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్:** మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కీసర హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ కు తాళం వేసే దుస్థితి వస్తే ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ఏం చేస్తున్నట్లు? హైదరాబాద్ సహా నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లో బస్తీ దవాఖానల పనితీరు దుర్బరంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు?

పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానల్లో ఎందుకు ఓపీ పడిపోయింది? పల్లె, బస్తీ దవాఖానలు ప్రారంభించి ప్రజల సుస్తీని బీఆర్ఎస్ ప్రభుత్వం పోగొడిగే, ఆ దవాఖానలకే సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది.

పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన దవాఖానలు కాంగ్రెస్ ప్రభుత్వంలో దిక్కుమొక్కు లేక మూతబడటం దురదృష్టకరం. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేటర్ సహా రాష్ట్రవ్యాప్తంగా 500 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసింది. ఇదేవిధంగా గ్రామాల్లో పల్లె దవాఖానలు ప్రారంభించింది. 15వ ఆర్థిక సంఘం ప్రశంసలను సైతం మన బస్తీ దవాఖానలు అందుకున్నాయి. కేసీఆర్ పదేళ్లలో తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశానికే రోల్ మోడల్ గా నిలిపితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఖ్యాతిని దూరం చేస్తున్నది. రోగనిర్ధారణ పరీక్షల భారం కూడా పేదలపై లేకుండా ఉండాలని టి డయాగ్నోస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసి, 134 రకాల ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు పేద ప్రజలకు అందించింది.

బీఆర్ఎస్ హయాంలో అద్భుతంగా పని చేసిన పల్లె, బస్తీ



దవాఖానలు, టి డయాగ్నోస్టిక్ సెంటర్లు కాంగ్రెస్ హయాంలో ప్రజాదరణ కోల్పోతున్నాయి. 14 నెలలు గడుస్తున్నా వైద్యారోగ్య శాఖ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం, వైద్యాధికారుల అలసత్వం పేద ప్రజలకు శాపంగా మారుతున్నది.

దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తున్నది. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలందించాల్సిన బస్తీ దవాఖానలు మధ్యాహ్నం వరకే మూతబడుతున్నాయి. వైద్యులు సమయానికి రాకపోవడం వల్ల, బస్తీ దవాఖానకు వచ్చే రోగులు తిరిగి వెళ్లిపోతున్నారు. వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో తెలియని పరిస్థితి.

కొన్ని చోట్ల వారానికి ఒకసారే వైద్యుడు వస్తుండటంతో ఓపీ గణనీయంగా పడిపోయింది. ఆదివారం బస్తీ దవాఖానలు సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, వైద్య సిబ్బంది రావడం లేదు. దీంతో దవాఖానలు తాళం వేసి ఉంటున్నాయి. టి డయాగ్నోస్టిక్ ద్వారా బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు టెస్టులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కొన్ని చోట్ల ల్యాబ్ టెక్నీషియన్ లేక, మరికొన్ని చోట్ల సర్వర్ సమస్యల వల్ల ఉచిత పరీక్షలు పేదలకు అందటం లేదు. బస్తీ దవాఖానల్లో మందులు కొరత వేధిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ మెడిసిన్స్ సరఫరా జరగటం లేదు. సిబ్బంది కొరత వేదిస్తుండగా, వేతనాలు సకాలంలో అందక వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా సమస్యల వలయంలో బస్తీ దవాఖానలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ కొట్టుమిట్టాడుతుంటే, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటు. ప్రజలకు వైద్య సేవలు అందించడం అనేది ఈ ప్రభుత్వ ప్రాధాన్య అంశాల్లో లేకపోవడం శోచనీయం. ముఖ్యమంత్రి, వైద్యారోగ్య మంత్రి ఇప్పటికైనా పల్లె, బస్తీ దవాఖాన, తెలంగాణ డయాగ్నొస్టిక్ సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు వైద్యం అందేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.



## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- కేంద్ర ప్రభుత్వ సంచలన నిర్ణయం

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు ఫిబ్రవరి 9న రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

## డిఏఎస్ బోర్డు సభ్యుడిగా గరికిముక్కు సుబ్బయ్య



**న్యూఢిల్లీ:** కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ డిఏఎస్ భారత ప్రభుత్వం అఖిల భారత బోర్డు సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన గరికిముక్కు సుబ్బయ్య నియమితులయ్యారు. గురువారం న్యూఢిల్లీలోజరిగిన డిఏఎస్ జనరల్ బాడి సమావేశంలో ఆయనకు బోర్డు సభ్యులుగా చైర్మన్ కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ నియామక పత్రం అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్దాం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎన్నికలకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళదామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలకు సూచించారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కోవెలమూడి రవీంద్రలతో కలిసి కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్ అధ్యక్షులతో



ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎమ్మెల్సి ఓట్లు అత్యధికంగా ఉన్నాయని, వారందరినీ డోర్ టూ డోర్ కలిసి ప్రచారం చేయటంతో పాటు, ఓటు ఎలా వేయాలన్న దాని మీద అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రంలోని మంచి పాలనకు తోడ్పాటునందించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. గత ప్రభుత్వం దెబ్బకు రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందని, దీనిని అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళే సత్తా ఎన్డీయే కూటమికి ఉందని, శాసనసభకు అత్యధిక సీట్లు గెలిపించిన మాదిరిగానే, శాసన మండలి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఆడక పద్మావతి, శ్రీవల్లి, మానం శ్రీనివాస్, సుఖవాసి శ్రీనివాస్ రావు, కసుకుర్తి హనుమంతరావు, రావిపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:** ఇక్కడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరగబోయే కృష్ణ–గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శ్యాసన సభ్యడు చదలవాడ అరవింద బాబు పాల్గొని, మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని సమన్వయంతో పనిచేయాలని కోరారు.

హామీలను నెరవేరుస్తూ పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ప్రజా కూటమి ప్రభుత్వ పాలన గురించి, పట్టభద్రుల



ఓటర్లను కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు ఓటు వేసే విధంగా వివరించాలన్నారు. కూటమి అభ్యర్థి గెలుపునకు క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నుండి కూటమి నేతలు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట పరిశీలికుడు మన్నవ మోహన్ కృష్ణ, కూటమి నేతలు పాల్గొన్నారు.

## వంశీ... పెద్ద అరాచక శక్తి!

- అతనొక ఒక అర్గనైజ్డ్ క్రిమినల్
- పట్టిసీమ మట్టిని కొట్టేసిన దోపిడీదారుడు
- అరెస్ట్‌పై గన్నవరం ప్రజలు హర్షం
- నరకాసురుడి వధగా భావిస్తున్న ప్రజానీకం
- విజయవాడ, గుడివాడ, బందర్, మాచర్ల, విజయనగరం, పులివెందుల, రాజంపేటల్లోనూ అరాచక శక్తులు ఉన్నాయ్
- వాటి అరాచకాలకు శిక్ష తప్పదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య హెచ్చరిక

**మంగళగిరి, మహానాడు:**

నాడు అరాచకానికి, అక్రమాలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు కేరాఫ్ గా మారిన గన్నవరంలో.. మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్ ను నరకాసురుని వధగా భావించి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పాలనలో విచ్చలవిడిగా రెచ్చిపోయి పేదలు, ఎస్సీలు, ఎస్టీలతో పాటు ప్రజలపై దాడులు చేసి, దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీ నేతల పాపాలు ఒక్కొక్కటిగా పండుతున్నాయి.



దాంతో భీతిల్లి కలుగులోకి వెళ్లి దాక్కున్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని గురువారం పోలీసులు ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు.

అరాచక పాలకులు, అరాచకానికి పాల్పడిన వ్యక్తులు ఎక్కడ ఉన్నా.. ఎప్పటికైనా శిక్ష అనుభవించి తీరాల్సిందే. విజయవాడలో ఉన్న మరో ఆరాచక శక్తి వంశీని అమయాకుడని చెప్పడం హాస్యాస్పదం. వంశీ ఒక అర్గనైజ్డ్ క్రిమినల్ అని గన్నవరం ప్రాంత ప్రజలే ఆరోపిస్తున్నారు. మూడో కంటికి తెలియకుండా హత్యలు చేయించగలడని అనుకుంటున్నారు. నేరం చేయడంలో ఇంత ఘనాపాటి అయిన వంశీని అరెస్ట్ చేస్తే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారు.

టీడీపీ కార్యాలయాన్ని తగలపెట్టి .. టీడీపీ నేతలపై దాడులు చేసి తిరిగి టీడీపీ నేతలపైనే అక్రమ కేసులు పెట్టించిన వ్యక్తి వల్లభనేని వంశీ. చివరకు మహిళలను కూడా 50 రోజులు జైలుకు పంపిన సైకో మనస్తత్వం కలిగిన వ్యక్తి ఈ వంశీ. ఇలాంటి అరాచక ఆర్గనైజ్డ్ క్రిమినల్ పై సెక్షన్ 111 కింద కూడా కేసు పెట్టాలి. పట్టిసీమ మట్టిని అప్పనంగా కొట్టేసిన పెద్ద దోపిడీదారుడు. దొంగపట్టాల పంపిణీ చేసిన చీటర్, బాపులపాడులో హత్యాయత్నంతో పాటు ఎన్నో అక్రమాలకు వంశీ కేరాఫ్ గా ఉన్నాడు.

ఈ దుర్మార్గాలపై ప్రశ్నించిన టీడీపీ నేతలపై నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడాడు. కంసుడిలా మా పార్టీ నుండి వెళ్లి మా పార్టీపైనే విషం చిమ్మాడు. అక్రమాలు, దోపిడీలతో లెక్కలేనంత ఆస్తులను పోగేసుకుని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేశాడు. ఆలస్యమైనా చట్టం ముందు దోషికి శిక్ష పడాల్సిందే. ఇటువంటి అరాచక శక్తులు గన్నవరంతో పాటు విజయవాడ, గుడివాడ, బందర్, మాచర్ల, విజయనగరం, పులివెందుల, రాజంపేటల్లో కూడా ఉన్నారు. వంశీతో పాటు వారికి కూడా చిప్పకూడు తప్పదు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య హెచ్చరించారు.








## తురకా కిషోర్ అనుచరుల అరాచకాలు అడ్డుకోండి!

- ఇంటిని కబ్జా చేసి కూల్చారని ఆవేదన
- న్యాయం చేయాలని విన్నపం
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు మంత్రి మండిపల్లి, రుడా చైర్మన్ వెంకటరమణ చౌదరి

**మంగళగిరి, మహానాడు:** వైసీపీ నాయకుడు తురకా కిషోర్ పేరు చెప్పి తమను చంపుతామని బెదిరించి, తాను తన కుమార్తెకు ఇచ్చిన ఇంటిని కూల్చి కబ్జా చేశారని.. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన పెద్దిరాజు, కృష్ణ, యండూరి వంశీ, ధనావత్ రమాదేవీ ఆమె భర్తలపై చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేసి కబ్జా నుండి తమ ఇంటిని విడిపించాలని చల్లా శివకుమార్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో నేతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,



రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- బాపట్ల జిల్లా, భర్తిపూడిలో తమ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సర్వే నెంబర్ 65/2లో అక్రమ లేఅవుట్లు వేసి విక్రయిస్తున్నారని.. దీంతో పంచాయతీ ఆదాయం కోల్పోతుందని.. దీనిపై అధికారులు దృష్టి పెట్టి అక్రమ లేఅవుట్లను రద్దు చేయాలని ఆచంట అమరేష్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక టీడీపీ పార్టీకి చెందిన ఎస్‌కే రమణారెడ్డిపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి తనను సాక్ష్యం చెప్పాలని ఆ పార్టీ నేతలు ఒత్తిడి చేయగా తాను దానికి అంగీకరించకపోవడంతో తనను శ్రీశ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పని నుండి తొలగించి ఉపాధి లేకుండా చేశారని చిత్తూరు జిల్లా, పుంగనూరుకు చెందిన ఈ. రత్తమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తిరిగి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.
- తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన గంధం శ్రీదర్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం వెల్వడం గ్రామానికి చెందిన గూడూరు రవింద్రారెడ్డి అనే వ్యక్తి తనకు ల్యాండ్ అగ్రిమెంట్ చేసి డబ్బులు తీసుకున్నాక మరొకరికి మళ్లీ పొలాన్ని అమ్మి తనను మోసం చేశాడని.. తాను ఇచ్చి డబ్బులు ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని.. దయ చేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం కరాలపాడ గ్రామాని చెందిన చల్లా మంగమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిలోకి వెళ్లకుండా దారిలేదంటూ పై పొలంవారు తమను చేలోకి వెళ్లకుండా అడ్డుకుంటు న్నారని.. దీనిపై సర్వే చేసి తమ పొలంలోకి వెళ్లేందుకు దారిని కల్పించాలని ఆమె గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- మున్సిపల్ ఎండో మెంట్ అధికారుల అండతో మైదుకూరు టౌన్‌లోని ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న శ్రీ మాధవాంజనేయస్వామికి చెందిన ఎండోమెంట్ భూములను కబ్జా దారులు కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నారని.. కబ్జా దారుల నుండి ఆ భూములను విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కడప జిల్లా చాపాడు మండలం చియ్యపాడు గ్రామానికి చెందిన శ్రీయపురెడ్డి రాజారామిరెడ్డి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు.
- వీఆర్వో ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ కు చెందిన పలువురు సభ్యులు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమకు రావాల్సిన పీఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||



# ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై హత్యాయత్నం!

- దాడిలో స్వయంగా పాల్గొన్న వైసీపీ నేత కొటారు అబ్బయ్య చౌదరి, అనుచరులు



ఏలూరు, మహానాడు: కూటమి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై త్యాయత్నం జరిగింది. దీంతో ఒక్కసారిగా దెందులూరు రగిలిపోయింది. బుధవారం అర్ధరాత్రి క్షణ క్షణం ఉత్కంఠగా తయారైంది. ప్రభాకర్ పై ఏలూరులో వైసీపీ మూకల హత్యాయత్నానికి పాల్పడ్డాయి. పక్కా పథకం ప్రకారం ఎమ్మెల్యే తో వాగ్వాదం, ఐరెన్ రాడ్‌తో చింతమనేని సహా ఆయన డ్రైవర్, గన్ మెన్‌పై అల్లరి మూకలు దాడి చేశాయి. చింతమనేని గన్ మ్యాన్ నుంచి గన్ లాక్కుని ఫైర్ చేయబోయారు. అయితే, సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. దాడిలో దెందులూరు వైసీపీ ఇన్‌ఛార్జి కొటారు అబ్బయ్య చౌదరి సహా దాదాపు 25 మంది పాల్గొన్నారు.

వట్లూరులో బుధవారం రాత్రి ఒక వివాహానికి హాజరై తిరిగి వస్తున్న సమయంలో ఎమ్మెల్యే చింతమనేనిపై ఈ దాడి జరిగింది. దుండగులు ఉద్దేశపూర్వకంగా తమ కారును అడ్డుపెట్టి, ఘర్షణకు దిగారు. అబ్బయ్య చౌదరి, అతని అనుచరులు.. ముందుగానే సిద్ధంగా ఉన్న వ్యక్తులతో వీడియోలు చిత్రీకరించి, వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూసి విఫలమయ్యారని బాధితులు తెలిపారు. పక్కా ఆధారాలతో పోలీస్ లకు చింతమనేని వర్గం ఫిర్యాదు చేసింది.



# జగన్‌కు రౌడీలంటే ఇష్టం!

- వంశీ ఒక చీడపురుగు
- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు

మంగళగిరి, మహానాడు: మహానుభావులు పుట్టిన నేలపై వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారు. పదేళ్ళ నుంచి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని, తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారని

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని, వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. తనపై అనేక నిరాధార నిందలు మోపారని గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నారన్నారు. వైసీపీ లో అవమానాలు మోయలేక తాను పార్టీ మారానన్నారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నారని జగన్ కు రౌడీలంటే ఇష్టమని వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి వంశీని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నారని విమర్శించారు.

వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశారని విజయవాడ రూరల్ మండలంలో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని, రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లేఅవుట్‌లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నేత తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడాడని ఆరోపించారు. పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని యార్లగడ్డ కోరారు. మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు వీరిద్దరు ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీద వంశీ అక్రమ కేసులు బనాయించారని నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళ్లు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.

# ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్ కర్ణాటక టీం

- ఆసక్తిగా ఫైనల్
- హోరాహోరీ పోరులో కేరళపై కర్ణాటక ఘన విజయం

విజయవాడ/మంగళగిరి: ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్ గా కర్ణాటక, రన్నర్ గా కేరళ జట్లు నిలిచాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్, అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 13 వరకు గడిచిన నాలుగు రోజులుగా మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. టోర్నమెంట్ ఆద్యంతం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కర్ణాటక జట్టు అంతిమంగా ఛాంపియన్‌గా నిలిచింది. కర్ణాటక టీం బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో రాణించి సమిష్టి కృషితో విజేతగా నిలిచింది.ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్





సభ్యుడు గోకరాజు గంగరాజు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించారు. విజేత కర్ణాటక జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేశారు. టోర్నమెంట్‌లో 9 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్ గా కేరళకు చెందిన అంకిత్ మిశ్రా నిలవగా తమిళనాడు కు చెందిన వేదాంత్ భరద్వాజ్ బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచారు. బెస్ట్ ప్లేయర్ గా కర్ణాటక కెప్టెన్ జె.సుచిత్ నిలిచారు.

ఈ సందర్భంగా గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఆసక్తిగా మ్యాచ్ జరిగిందని, క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనటం మంచి పరిణామమన్నారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ మాట్లాడుతూ కర్ణాటక, కేరళ ఏజీ జట్లు ప్రొఫెషనల్స్ కు తీసిపోని విధంగా ఆడారన్నారు. ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) శరత్ చతుర్వేది మాట్లాడుతూ కర్ణాటక జట్టు చేసిన స్కోర్ ను కేరళ జట్టు ఛేజ్ చేసేందుకు బాగా కష్టపడ్డారని కానీ మిడ్ లెవెల్ టీమ్ బాగా రాణించలేదన్నారు.

తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 190 రన్స్ చేసింది. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేరళ టీం నిర్దేశిత 20 ఓవర్లలో 162 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) శాంతి ప్రియ, సీనియర్ డీఏజీలు కె.భాస్కర్, కిషోర్ రెడ్డి, డీఏజీలు రాకేష్ నాయక్, ఎన్.నిఖిల, లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు వ్యాఖ్యలు విచారకరం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విజయవాడ, మహానాడు: పేద ప్రజలకు రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ప్రజలను పరాన్నజీవులుగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ధర్మానం వ్యాఖ్యలు చేయటం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుపేద ప్రజల బాగోగుల కోసం ప్రభుత్వాలు ఇచ్చే అరకొర సాయాన్ని ఉచితాలుగా పేర్కొనడం, ఆ సాయాన్ని పొందే ప్రజలు పని చేయడానికి ఇష్టపడటం లేదని, వారిని పరాన్నజీవులుగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు చేయటం విచారకరం.

పేద ప్రజల కుటుంబాల్లో ఇసుమంతైనా సంతోషం కోసం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ఆలోచించి ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఉచితంగా సహాయం చేస్తున్నాయి. ఉచితాల వల్ల ప్రజలు పనిచేసేందుకు ఇష్టపడకుండా సోమరిపోతులుగా, పరాన్నజీవులుగా మారుతున్నారని ఆ సాయాన్ని తప్పుపడుతూ సాక్షాత్తు అత్యున్నత స్థానంలో ఉన్న న్యాయమూర్తులు మాట్లాడటం శోచనీయమన్నారు.

# మరో నాలుగైదు మృగాలు కూడా ఊచలు లెక్కపెట్టాల్సిందే..

- తొలి రౌండ్ పూర్తయ్యాక విదేశాలకు పారిపోయేందుకు వల్లభనేని వంశీ ప్రయత్నం
- ఆయన వాగుడుకు ముందు వారి కుటుంబ సభ్యులే శిక్షించాలి
- బొత్స, భూమనలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలి
- వారిలో మనుషులకు ఉండాల్సిన రక్తం ఉందా?
- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం

మంగళగిరి, మహానాడు: వంశీ లాంటి మృగాలు ఉండాల్సింది జైలులోనే... ఏ తప్పు చేయకపోతే మొదటి రౌండ్ ఫలితంతోనే దేశం వదిలి ఎందుకు పారిపోయాడు. మరో నాలుగైదు మృగాలు కూడా ఊచలు లెక్కపెట్టాల్సిందే.. వైసీపీలో టాప్ టూ బాటమ్ అందరూ అలాగే తయారయ్యారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన గురువారం ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఇలాంటి వారిని సమర్ధించి, ప్రోత్సహించే జగన్ రెడ్డికి పార్టీ నడిపే అర్హతే లేదు. ఈ రాష్ట్రంలో జగన్ రెడ్డిని మించిన చీటర్ లేరన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

వల్లభనేని వంశీ లాంటి పశువు బయట ఉండకూడదని, జైల్లో ఉండాలని ప్రజలందరూ కోరుకున్నారు. భారతదేశం నుంచి పారి పోయే ప్రయత్నం చేసి చివరకు జైలులో ఊచలు లెక్కబెడుతున్నాడు.

తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తి... వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే ప్రాణాలతో ఉండే వాడు కాదు. ఈ రోజు కూడా అరెస్టు తర్వాత రకరకాల నాటకాలకు తెరలేపాడు. మా పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఒక పేద వ్యక్తిని ప్రాణాలు తీస్తానని భయపెట్టి కేసు విత్ డ్రా డ్రామాలాడాడు. వల్లభనేని వంశీ చేసిన పాపాలు ఒకటి కాదు..రెండు కాదు... భాషకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. అధికారంలో లేనప్పుడు చంద్రబాబు నాయుడు ఏం పీకుతాడని వాగాడు... ఉడకబెట్టిన నాగడదుంప, ఉత్త గొట్టం ఊరేగింపు అంటూ ఏదేదో కూతలు కూశాడు. లోకేష్ గురించి కూడా అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయాడు. వంటి నిండా ఫ్యాట్ పెంచుకుని పెద్దపుడింగిలా నోటికొచ్చినట్టు ఏదేదో కూతలతో చెలరేగాడు. వంశీది అసలు మనిషి జన్మేనా.. అతనిలో మానవత్వం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడడు.

క్రూరమృగం లాంటి వంశీని మొదట ఆయన కుటుంబ సభ్యులే శిక్షించాలి.. అతడు క్షమించాల్సిన వ్యక్తి కాదు. మా నాయకులను ఏం పీకుతారంటూ కూసిన వంశీ ఎన్నికల ఫలితాల సమయంలో మొదటి



రౌండ్ లోనే అమెరికాకు పారిపోయాడు. ఇండియాను వదిలేసే ప్రయత్నం చేసిన పిరికిపంద వల్లభనేని వంశీ. వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా క్రూరమైన పాలన ఇప్పుడు లేదని గ్రహించి తిరిగి ఇక్కడే ఉంటున్నాడు. వల్లభనేని వంశీ పేరు చెబితేనే చార్లెస్ శోభారాజ్ గుర్తుకొస్తాడు.

చంద్రబాబు నాయుడు చీటర్ అంటూ సాక్షిలో గురువారం జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్లు చూశాం... మద్యపాన నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి ప్రతి నెలా రూ.350 కోట్లు చొప్పున 20 వేల కోట్లు దోచుకోవడంతో పాటు నాసిరకం మందుతో ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.. ఇక్కడ చీటర్ జగన్మోహన్ రెడ్డా... చంద్రబాబు నాయుడా? వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు... ఏటా జాబ్ క్యాలెండర్ తో పోస్టుల భర్తీ అన్నాడు.. ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ అని ప్రగల్భాలు పలికాడు..

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను మోసం చేసింది ఎవరు.. జగన్మోహన్ రెడ్డి కాదా..? మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అసలు రాజధానే లేకుండా చేసిన చీటర్ ఎవరు? ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసి ఈ రోజు మా నాయకుడిని చీటర్ అంటావా...నువ్వెంత...మీ బతుకెంత?

తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి... వైసీపీలో ఒక్క జగన్ రెడ్డే కాదు..టాప్ టూ బాటమ్ అందరూ అలాగే ఉన్నారు.

ప్రధానంగా వంశీ లాంటి నలుగురైదుగురు చట్టానికి అతీతులు కాదు. మా కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దోచుకోవడం లాంటివి చేసిన ఆ జంతువులు కూడా కచ్చితంగా ఊచలు లెక్కపెట్టాల్సిందే... రాష్ట్రంలో ప్రజలతో పాటు టీడీపీ కార్యకర్తలు కొంచెమైనా తృప్తిగా ఉండాలంటే ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిన వారికి చట్టం ప్రకారం శిక్ష పడాలి. మేం చేయని తప్పులకు అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. అర్ధరాత్రుల వరకూ పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టారు... మా నాయకుడి చంద్రబాబు నాయుడుతో పాటు సామాన్య కార్తకర్తలెందరినో జైలులో పెట్టారు...

మా ప్రభుత్వం చట్టానికి లోబడి ముందుకు సాగుతూ అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడం ద్వారా ప్రజల్లో భరోసా నింపుతుంది. బొత్స, భూమనలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాల్సిన అవసరం ఉంది.. వారిలో మనుషులకు ఉండాల్సిన రక్తం ఉందా...అని పరిశీలించాలి. ఈ రోజు మీడియా ముందు చిలక పలుకులు పలకడం కాదు..తప్పు చేసిన రోజే చెక్కతో కొట్టుండాలి. మనుషులు వాడకూడని భాష వాడిన వంశీని సమర్ధించడం సిగ్గుచేటు... ఆయనను అరెస్ట్ చేయకుండా ఏం చేయాలో చెప్పండి. ఏ తప్పు చేయకపోతే మొదటి రౌండ్ ఫలితం తర్వాతే ఎందుకు పారిపోయాడు? ఇలాంటి వారిని సమర్ధించి, ప్రోత్సహించే జగన్మోహన్ రెడ్డికి ఒక రాజకీయ పార్టీని నడిపే అర్హతే లేదు? జగన్మోహన్ రెడ్డిని చూసి అందరూ అలాగే తయారవుతున్నారు.. జైలుకు పోతే ముఖ్యమంత్రి కావొచ్చని నాయకులను ప్రోత్సహించే నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదు? వల్లభనేని వంశీ అరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలపై సీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలి.

# బర్డ్ ఫ్లూపై భయం వద్దు!

- వ్యాధి వ్యాప్తిపై నిరంతరం నిఘా
- నియంత్రణకు పటిష్ఠ చర్యలు
- తప్పుడు వార్తలు ఇచ్చే వారిపై కఠిన చర్య
- వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




అమరావతి, మహానాడు: బర్డ్ ఫ్లూపై ఎవరూ భయం, ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఈ మేరకు మంత్రి గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో మాట్లాడారు. బర్డ్ ఫ్లూ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు భోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యురిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారని తెలిపారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని మంత్రి చెప్పారు.

ఉడికించిన గుడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజలు భయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టిందని, ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు, కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని అయిదు ఫౌల్ట్రీల్లో ఈ వ్యాధి సోకినట్టుగా గుర్తించామని తెలిపారు.

ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని, ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటువంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు.

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకుడు డాక్టర్ టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణ చర్యలను తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గుడ్లను నాశనం చేశామని, మరో రెండు, మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టినట్టు మంత్రి తెలిపారు.







# తైవాన్... తయారయ్యేన్!

- ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాలకు చేయూత
- ఆ దేశ బృందంతో లోకేష్ భేటీ
- తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ తో మంత్రి చర్చలు
- ఆయా రంగాల అభివృద్ధితో లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు

అమరావతి, మహానాడు: ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ తో గురువారం నారా లోకేష్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామి గా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి లోకేష్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014- 19 వరకూ తిరుపతి లో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. పై రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి... లక్షలాది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే దీనిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పనిచేస్తున్నాం అని లోకేష్ అన్నారు.





తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి అనే ప్రణాళికలతో ఉన్నాయి. ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేష్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని లోకేష్ కోరారు.

ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం అన్నారు. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సుసిండో కన్సల్టెన్సీ మ్యానేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవెలప్మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||





# పర్యాటకం.. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబం!

- రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి సరికొత్త ప్రణాళికలు రూపొందించండి
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించినట్టు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు ఉన్నతాధికారులు, అధికారులు హాజరయ్యారు.

పర్యాటక రంగ అభివృద్ధికి శాఖ తరపున విస్తృత ప్రచారం కల్పించి రానున్న ఐదేళ్లలో 20 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా, భారీ సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారని మంత్రి వెల్లడించారు. పర్యాటకం అంటే కేవలం ఆదాయ వనరే కాదని రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రధాన వేదిక అని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన అన్ని సూచనలను త్వరలోనే ఆచరణలో పెడతామని, సరికొత్త ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయాలను మంత్రి వివరిస్తూ ఏమన్నారంటే... తిరుపతి, విశాఖ, అమరావతి, శ్రీశైలం, రాజమహేంద్రవరంలో టూరిజం హబ్స్ ఏర్పాటు చేయాలి. శ్రీశైలంను మెగా ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి స్థానికంగా ఉన్న సమూహాలను భాగస్వామ్యులుగా చేసి సమీపంలోని డ్యామ్, అటవీ ప్రాంతం, టైగర్ సఫారి లను కలుపుతూ సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలి

## త్వరలో ఐల్యాండ్‌ల అభివృద్ధి

విజయవాడలోని భవానీ ఐల్యాండ్, కాకినాడ సముద్రంలోని హోప్ ఐల్యాండ్, రాజమహేంద్రవరం సమీపాన ఉన్న పిచ్చుక లంక, అమరావతి సమీపంలోని ఐల్యాండ్స్ ను అభివృద్ధి చేసి సంబంధింత ప్రాంతాల్లో హోటల్స్ ఏర్పాటు చేసేలా ఇన్వెస్టర్లను ఆహ్వానించాలి.

## రాష్ట్రంలో త్వరలోనే హోమ్ స్టేలు

ఎన్ఆర్ఐలను భాగస్వామ్యులను చేస్తూ జాయింట్ వెంచర్ గా రాష్ట్రంలో హోమ్ స్టేలను ఏర్పాటు చేయాలి. పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఉమ్మడి కుటుంబాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మండువాలోగిళ్లను అందుబాటులోకి తీసుకువచ్చి సమీపంలోని ప్రాంతాలను కూడా సందర్శించేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. అదేవిధంగా కొండపల్లి, ఏటికొప్పాక, ఉప్పాడ, ధర్మవరం, మంగళగిరి, శ్రీకాళహస్తి తదితర ప్రాచీన హస్తకళా ఖండాలకు, చేనేత వస్త్రాలకు మరింత ప్రాచుర్యం కల్పించేలి. హ్యాండీక్రాఫ్ట్ ను అనుసంధానం చేయాలి. అంతేగాక ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించి ధ్రువీకరించిన ఉత్పత్తులు, వాటి నేపథ్యాన్ని వివరించేలా క్యూఆర్ కోడ్ ను ఏర్పాటుచేసి పర్యాటకులకు అతిథ్యం కల్పించాలి.

## పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు

జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రత్యేకంగా కన్సల్టెంట్ లను నియమించుకోవాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హోటల్స్, శుభ్రంగా ఉండేలా నిర్వహణ, మౌలిక వసతులు కల్పించాలి. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో సైతం ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు పెట్టాలి. ఈ క్రమంలో జాతీయ, అంతర్జాతీయ ట్రేడ్ ఫేర్ లలో పాల్గొనాలి. అంతర్జాతీయ పర్యాటక ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. టూరిజం అంటే ఈవెంట్స్, టాలెంట్స్, హోటల్స్, ట్రావెల్ అండ్ టూరిస్ట్ ఆపరేటర్స్, స్కిల్ ఇన్ స్టిట్యూషన్స్ .

## రోప్ వేలు, రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలతో నూతన శోభ

రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో రోప్ వేలు ఏర్పాటు చేయాలి. మరో 3,4 నెలల్లో గండికోట, సూర్యలంక, లంబసింగి, అరకు, రాజమండ్రి, బ్రిడ్జిలంక ప్రాంతాల్లో రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలు ఏర్పాటు చేయాలి. వర్టికల్, హారిజెంటల్ తరహాలో అంటే పర్యాటక ప్రాంతాల్లో మ్యూజియంలు, ఫోర్ట్‌లు, శిల్పారామాలు, స్థానిక హస్తకళలు, ఎలిఫెంట్, టైగర్ సఫారీలు, బర్డ్ శాంక్చుయరీలు ఏర్పాటు చేస్తూ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందించాలి.

## అరకు కాఫీ బ్రాండ్‌కు విస్తృత ప్రచారం

అరకు కాఫీకి మరింత ప్రాచుర్యం కల్పించేలా ప్రతి పర్యాటక కేంద్రంలో కెఫేలు ఏర్పాటు చేయాలి. క్రూయిజ్ టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పురోగతిని పర్యవేక్షించాలి. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ప్రసిద్ధి పొందిన రుచులకు ప్రాధాన్యం కల్పించాలి.

## త్వరలోనే అందుబాటులోకి సరికొత్త పర్యాటకం

కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి. అన్ని వయస్కుల వారు ఆహ్లాదంగా గడిపేలా, పర్యాటక అనుభూతి పొందేలా ఆకర్షించాలి. గండికోట, ఒంటిమిట్ట, సోమశిల డ్యామ్, తాళ్లపాక అన్నమాచార్యుని స్వస్థలం వంటి ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ లుగా ఏర్పాటు చేయాలి.

## రుచులకు విస్తృత ప్రచారం

రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ప్రఖ్యాతి పొందిన వంటకాలకు సంబంధించిన అంశంపై సీఎం విస్తృతమైన ప్రాచుర్యం కల్పించాలని ఆదేశించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సంబంధిత వంటలను తయారు చేసే చెఫ్ లను స్కిల్ డెవలప్ మెంట్, టూరిజం ప్రాంతాల్లో అవసరమైన మేరకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. కళాశాలల్లో పర్యాటక కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలి. కాలేజీల్లో జరిగే స్నాతకోత్సవాలు, వార్షికోత్సవాల్లో పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించాలి. తదనుగుణంగా కాలేజ్ ల ఈవెంట్ క్యాలెండర్ సిద్ధం, టూరిస్ట్ గైడ్స్ కు శిక్షణ, ప్రైవేట్ సంస్థల సహకారంతో పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ స్వేచ్ఛగా విహరించేలా, మధురానుభూతిని ఆస్వాదించేలా ప్రధాన పర్యాటక కేంద్రాల్లో డబుల్ డెక్కర్ టూరిజం బస్సులు ఏర్పాటు చేయాలి.

## కెనాల్స్‌ను అందంగా తీర్చిదిద్ది పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

రివర్ ఫ్రంట్ టూరిజంలో భాగంగా రాజమహేంద్రవరం, పాపికొండలు, అంతర్వేది ప్రాంతాల్లో ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆకర్షించి అభివృద్ధి చేయాలి. ప్రధానంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ సమీపంలోని బకింగ్ హామ్ కాలువ, గుంటూర్ చానల్ తదితర ప్రాంతాలను వృద్ధి చేయాలి. సీప్లేన్, హెలీ టూరిజంలు త్వరితగతిన పర్యాటకులకు అందుబాటులోకి తేవాలి. తిరుపతిని చైన్ ఆఫ్ ట్యాంక్ గా, వైజాగ్ ను సిటీ ఆఫ్ బీచెస్ గా, ఎకో టూరిజంలో భాగంగా కంబాలకొండ శాంక్చుయరీ, శేషాచలం అడవులు, తలకోన, తిరుపతి, రాయచోటి, పీలేరు తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి తిరుపతి సమీపంలోని చంద్రగిరి కోట, కర్నూలు నగరం నడిబొడ్డున ఉన్న చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు, చిత్తూరు జిల్లాలోని కొంగుంది కోటలను అభివృద్ధి, గుంటూరు జిల్లా రాజధాని సమీపంలోని ఉండవల్లి, సీతానగరం, తాడేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొండలపై పర్యాటకులకు ట్రెక్కింగ్ అందుబాటులోకి తీసుకురావాలి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో ఉన్న శిల్పారామాల్లో ఆడిటోరియంలు నిర్మించాలి.

## పెట్టుబడులకు ఇదే సరైన సమయం

రాష్ట్రంలో సహజ సిద్ధమైన ప్రకృతి రమణీయ ప్రదేశాలు, అపార పర్యాటక వనరులు, సుదీర్ఘ సముద్రతీరం, చారిత్రాత్మక కోటలు, ప్రాశస్త్యం కలిగిన పురాతన దేవాలయాలు, సజీవ నదులు తదితర వేలాది పర్యాటక ప్రదేశాలున్నాయన్న సీఎం పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, కొత్త టూరిజం పాలసీ అందుబాటులోకి వచ్చిందని వివరించి పెట్టుబడిదారులను ఆహ్వానించాలి.


మరో 3,4 నెలల్లో తరువాత నిర్వహించే సమావేశం నాటికి ప్రతి జిల్లాల్లో స్థానిక ఈవెంట్స్, పర్యాటకులకు సీప్లేన్ సేవలు వినియోగంలోకి రావాలి. స్పోర్ట్స్ ఈవెంట్స్, బీచ్‌లు, క్రూయిజ్ టూరిజం సేవలు అందుబాటులోకి రావాలి. ప్రత్యేకించి ఈ ఏడాది చివరి నాటికి హోటళ్లలో 20వేల రూమ్స్ అందుబాటులోకి తేవాలి. ఐదేళ్లలో రాష్ట్రంలో 50 వేల రూమ్స్ అందుబాటులోకి తీసుకురావాలి. సరైన సమయ ప్రణాళికతో ముందుకెళ్లి పూర్తి చేస్తామన్నారు.

సమీక్షా సమావేశం అనంతరం ఇటీవల నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో అట్టహాసంగా నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ బుక్ ను సీఎం విడుదల చేశారు. పుస్తకం అద్భుతంగా రూపొందించారని మంత్రి కందుల దుర్గేష్, అధికార బృందాన్ని అభినందించారు.

సమావేశంలో ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా, టూరిజం శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ కమిషనర్ జి. వాణిమోహన్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీలు పద్మావతి, శేషగిరి, ఏపీ టూరిజం అథారిటీ సీఈవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.







# స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న పవన్

- షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం
- కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి

**తంజావూరు, మహానాడు:** ఆది ప్రణవనాదం.. ఓం కార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో అయిదో క్షేత్రం స్వామిమలై. అక్కడ కొలువైన శ్రీ స్వామినాథ స్వామి వారిని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు కన్నన్ గురుకల్... సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. పంచ హారతులతో హారతి ఇచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్తంభానికి మొక్కారు. స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ తో పాటు ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

## శ్రీ సుందరేశ్వరన్, మీనాక్షీ అమ్మన్ దర్శనం

శ్రీ స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు పవన్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.










జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||



## ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని తాలూకా సెంటర్లో గల జడ్పీ గర్ల్స్ హై స్కూల్, సుగాలి కాలనీ జడ్పీ హైస్కూల్ టీచర్లతో గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ, పరిశీలకుడు వేములకొండ శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు.

ఉపాధ్యాయులు, ప్రతిభావంతులు, మేధావులు అందరు కూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని



కోరారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని హామీ ఇచ్చారు.



## వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం: ధూళిపాళ్ళ

**గుంటూరు,మహానాడు:**

గుంటూరులోని పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మరియు మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కర్త దేవినేని ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థి వల్ల వ్యక్తిగతంగా మరియు రాజకీయంగా తనకు ఎదురైనటువంటి ఇబ్బందులు గురించి క్యాడర్‌కు వివరించారు. అయినప్పటికీ వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం అనే అభిప్రాయంతో అభ్యర్థితో సంబంధం లేకుండా దేవినేని ఉమ గారి సమన్వయంతో పనిచేయాలని కేడర్‌కు దిశా నిర్దేశాన్ని సూచించారు. ధూళిపాళ్ళ కుటుంబం పార్టీ నిర్ణయాలకు ఎప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కర్త దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ నాకు సోదరుడు నరేంద్రకి 30 సంవత్సరాలుగా మంచి అనుబంధం ఉన్నదని, వారి కుటుంబం పార్టీ స్థాపించిన దగ్గర నుండి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. పార్టీ క్లిష్ట సమయాల్లో నిలబడి పార్టీ కోసం కష్టపడే నాయకులలో మొదటివాడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ వెలగపూడిలో సచివాలయం బ్లాక్ 2నందు ప్రకాశం జిల్లా సమస్యల మీద జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మా శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డిని కలిసి చర్చించిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం నందు ఉన్న ఎన్టీఆర్ సృజల స్రవంతి మినరల్ వాటర్ ను ప్రారంభించిన నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య



## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**మంగళగిరి, మహానాడు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు గురువారం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణ, విజయవాడ జిల్లాల నాయకులు, కార్యకర్తలతో పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా, ఆయన 20,000 మందికి పైగా కార్యకర్తలు, ఇంచార్జిలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలకు ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.

ప్రతి కార్యకర్తనూ, నాయకుని తప్పనిసరిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు చేసుకోవాలని కోరారు. ఇందుకోసం, కార్యకర్తలు వాటర్ దృష్టితో, ఎంపిక చేయవలసిన 1వ, 2వ ప్రాధాన్య ఓటు పద్ధతులను వివరించి, ప్రతి ఓటర్‌ను చైతన్యపరుస్తూ, కమిటీల రూపంలో పని చేయాలని సూచించారు. అలాగే, మానిటరింగ్ సిస్టమ్ ద్వారా చంద్రబాబు నాయుడు, లోకేష్ ఎప్పటికప్పుడు పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. రాబోయే రెండు వారాలు పార్టీకి అత్యంత కీలకమైన సమయమని పేర్కొంటూ, గెలుపు కోసం మైదానంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని కూడా స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ ద్వారా, కాంపెయిన్ ప్రక్రియలో ఎదురైన సమస్యలు, సూచనలపై గమనించి, వాటిని సర్దుబాటు చేసే విధంగా ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, మంత్రులు కలిసి పని చేయాలని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మూడు నుండి నాలుగుసార్లు సభ్యులతో సమావేశాలు నిర్వహించి, సభ్యులను పర్యవేక్షించడంతోపాటు, అవి ప్రామాణికమైనవిగా కొనసాగించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా నాయకులైన ప్రతి ఒక్కరి నామినేషన్ కూడా పార్టీకి ఉపయోగకరంగా మారుతుందని సూచించారు.

దాడులు, కార్లను తగలబెట్టించిన వంశీ...

## ‘మంచివాడు, సౌమ్యుడు, మంచి స్నేహితుడు’!

- రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే..
- నేతలు, కార్యకర్తల శ్రమతో గెలిచి, వారికే వెన్నుపోటు
- వల్లభనేని పాపాల పుట్ట బద్దలైంది
- మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు

**మంగళగిరి, మహానాడు:** జగన్ 2.0 కన్నుసన్నల్లో పనిచేస్తున్న బ్రోకర్ వంశీ కటకటాల పాలయ్యాడు.పెద్ద సైకో డైరెక్షన్ లో చిన్న సైకో కటకటాల పాలయ్యాడు. బచ్చుల అర్జునుడు గన్నవరం ఇన్‌ఛార్జి గా పనిచేస్తున్న సమయంలో చావు బతుకుల్లో హాస్పిటల్లో ఉన్న సమయంలో ఈ సైకో బ్లేడ్ బ్యాచ్ వైసీపీ నాయకులతో వందలాది మందితో గన్నవరం టీడీపీ కార్యాలయం మీద దాడి చేయించారు. అంతే కాకుండా దగ్గరుండి కార్యాలయాన్ని, కార్లను తగలబెట్టించాడు. ఇలా అనేక అఘాయిత్యాలకు పాల్పడ్డారు. ఇంత చేసినా కూడా జగన్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో వంశీని ప్రజలకు పరిచయం చేస్తూ మంచివాడు, సౌమ్యుడు, మంచి స్నేహితుడు అంటు గొప్పలు చెప్పారని మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

అన్నం పెట్టిన పార్టీ, కన్న తల్లిలాంటి పార్టీ విజయవాడ పార్లమెంటులో ఓడిపోతే వల్లభనేని వంశీకి రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే. గన్నవరంలోకి పార్టీ కార్యాలయం పెట్టి నాయకులు, కార్యకర్తల శ్రమతో రెండుసార్లు గెలిచి అదే నాయకులకు, కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచావు. నువ్వు శ్రీ రంగ నీతులు చెప్తావా..? నువ్వు చేసిన అరాచకాలు.. దోపిడీ.. భూ కబ్జాలు చాలానే ఉన్నాయి. విమానాశ్రయం బాధితులు అక్కడ భూములు ఇస్తే ఆ భూములను కూడా కొల్లగొట్టి గ్రావెల్ అమ్ముకున్నారు. సెంటు పట్టా పేరుతో పేదవాడికి ఇచ్చిన పొలం కూడా 10 లక్షలకు, 50 లక్షలకు ప్రభుత్వానికి అంటకట్టి మళ్ళీ మెరక పేరుతో వందల కోట్లు దోపిడి చేశావని ఉమా విమర్శించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... పోలవరం మట్టి, పట్టిసీమ కాలువ పందికొక్కుల్లా వంశీ, అనుచరులు అంతా కూడా దోచుకున్నారు. బ్రహ్మలింగం చెరువు, దేవుడి బొమ్మలు కూడా పురాతనమైనవని హైకోర్టు కూడా చివాట్లు పెట్టి మొట్టికాయలు వేసింది. ఇవన్నీ కూడా విజిలెన్స్ విచారణలో త్వరితగతిన కేసులు నమోదు చేయాలి. ఇటువంటి అరాచక శక్తులు, సైకోలు దోపిడీలు చేసేవాళ్ళ ప్రజా జీవితంలో ఉండటానికి అనర్హులు.

మీ పాపం బద్దలై ఫిర్యాదుదారుణ్ణే కిడ్నాప్ చేసి సాక్ష్యాలు చెప్పించగలవా? చట్టం అంటే గౌరవం లేదు.. వ్యవస్థలు అంటే




గౌరవం లేదు.. పెద్ద సైకో జగన్ అయితే చిన్న సైకో వంశీ.. ఇదా నీ 2.0.. ఇదా... నీ అరాచకాలు.. ఆ పాపాల ఫలితమే నీ అరెస్ట్. నరేంద్రని కరోనా టైంలో అరెస్టు చేయించావ్.. అచ్చెన్నాయుడిని ఫైల్స్ ఆపరేషన్ అప్పుడు చేయించావు. ఇవాళ సంకల్ప సిద్ధి.. ఎన్ని కోట్ల కుంభకోణం అది అని కూడా బయటికి రావాలి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం గన్నవరం.. అటువంటి నియోజకవర్గంలో నువ్వు చేసిన పాపాలు, కుట్రలు, కుతంత్రాలు, దందాలు, భూ సెటిల్మెంట్లు, ఎన్ని వందల కోట్లు బ్యాంకుల నుంచి డ్రా చేశావు. హైదరాబాద్లో అవ్వచ్చు.. ఇక్కడ అవ్వచ్చు.. రెండు రాష్ట్రాల్లోని భూదందాలు ఎన్ని? ఇవన్నీ కూడా బయటికి రావాలి.

మట్టి మాఫియా ఎంత దోపిడీ జరిగిందో బయటికి రావాలి. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క దళారి, ఎక్కడికక్కడ భూ సెటిల్మెంట్లు, ఎక్కడికక్కడ అరాచకాలు..

తొమ్మిది నెలలుగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కూడా ఇటువంటి దోపిడీలు, అరాచకాలు చేసిన వ్యక్తులు కటకటాల పాలు అవ్వాలని కోరుకున్నారో.. నీ పాపం బద్దలై నువ్వు చేసిన దుర్మార్గానికి.. నువ్వు చేసిన ఈ కిడ్నాప్ బాగోతానికి మూల్యం చెల్లించుకొని నీ 2.0 జగన్ రెడ్డి.. నీ డైరెక్షన్ లో నీ వంశీ కటకటాల పాలయ్యాడు. ఎక్కడెక్కడ ఎన్ని వందల కోట్లు ఎటు వెళ్ళాయి.. బ్రహ్మలింగం చెరువు అవ్వచ్చు.. ఎయిర్పోర్టు భూములకు సంబంధించిన దందాలు, భూ కబ్జాలు, కాసినోళ్ళు, దందాలు మొత్తం ఉభయ రాష్ట్రాల్లో నీ దందాలన్నీ కూడా.. నీ కార్యక్రమాలన్నీ కూడా.. నీ దోపిడీలన్నీ కూడా.. రంగబాబు అనే నాయకుడి మీద దాడి చేయించి కేసులు పెట్టావు.

లోకేష్ పాదయాత్రలో రంగన్నగూడెంలో మేం వెళ్తా ఉంటే పాదయాత్రలో ఫ్లెక్సీలు కట్టి మా మీద దాడి చేయించే ప్రయత్నం చేసి మా మీదే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించావు. గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు, కొనకళ్ల నారాయణ, కొల్లి రవీంద్ర, నేను మొత్తం మా నాయకులు అందరి మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307 కేసులు పెట్టించావు. అలాగే గన్నవరంలోని మా పార్టీ కార్యాలయం మీద దాడి చేసి, కార్లు తగలబెట్టి మళ్ళీ మా నాయకుల మీదే 27 మంది మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307 కేసులు, అడ్డగోలు సెక్షన్లు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైల్లో, రకరకాల జైల్లో పెట్టించావు.

ఒక మహిళా నాయకురాలు ఇంట్లో బట్టలు మార్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా పోలీసులతో హనుమాన్ జంక్షన్ లో లాక్కెళ్ళిన కార్యకర్తలు ఉన్నారు. మళ్ళీ నలుగురు మహిళలను తీసుకెళ్లి అర్ధరాత్రి గన్నవరం దాడి సమయంలో బందరు సముద్రం దగ్గర అరెస్ట్ చేసి అర్ధరాత్రిపూట ఆ మహిళల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టావు? పోలీసులతో నువ్వు చేయించిన దుర్మార్గాలు, నీ బ్లేడ్ బ్యాచ్‌తో చేయించిన దాడులు పట్టాభిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి చేసిన అరాచకాలు ఒకటా రెండు ఎన్నని చెప్పమంటావ్ జగన్ రెడ్డి? వంశీ, మీరు చేసిన అరాచకాలు వీటన్నిటికీ కూడా ఫుల్ స్టాప్ పడాలి. ఇటువంటి అరాచకాలు చేసిన ప్రతి ఒక్కరూ కూడా శిక్షారులే. ఇటువంటి వాళ్ళందరికీ కూడా కటకటాలు లెక్కపెట్టే సమయం వచ్చింది. చట్టం ఎవరిని వదిలిపెట్టదని మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

## కొత్త యూస్ కేసెస్‌తో ముందుకు రండి

- డ్రోన్ కార్పొరేషన్ సహకారమందిస్తుంది
- ఔత్సాహిక విద్యార్థులకు సీఎండీ దినేష్ కుమార్ పిలుపు
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థుల రూపొందించిన యూస్‌కేసెస్ ప్రదర్శన
- ఆకట్టుకున్న మారిటైమ్ సర్వైలెన్స్, వైల్డ్ లైఫ్ సర్వైలెన్స్ డ్రోన్లు

**అమరావతి, మహానాడు:**

వినూత్నమైన టెక్నాలజీతో కూడిన డ్రోన్ యూస్ కేసెస్‌తో విద్యార్థులు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. అలాంటి విద్యార్థులకు తమ సంస్థ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్ సందర్భంగా ఔత్సాహిక విద్యార్థుల కోసం డ్రోన్‌ల ద్వారా ఉపయోగించే యూస్ కేసెస్‌పైన హ్యాకథాన్ నిర్వహించింది. అందులో ఉత్తమ యూస్ కేసెస్ ప్రజెంట్ చేసిన విద్యార్థులకు ఆ సమ్మిట్ సందర్భంగా బహుమతులు అందజేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు తమ యూస్ కేసెస్‌ను అప్పుడు వర్చువల్ విధానంలో ప్రజెంట్ చేశారు. ఇప్పుడు వాటిని రియల్ టైమ్‌లో అభివృద్ధి చేసే డ్రోన్ కార్పొరేషన్ ముందు ప్రదర్శించే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం పది మంది విద్యార్థులు రూపొందించిన సరికొత్త, వినూత్న యూస్ కేసెస్‌ను స్థానిక ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆ యూనివర్సిటీ సౌజన్యంతో నిర్వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్ విద్యార్థులు రూపొందించిన డ్రోన్ యూస్ కేసెస్‌ని స్వయంగా తిలకించారు. విద్యార్థులను అడిగి వాటిని వారు రూపొందించిన విధానం ఎంచుకున్న పద్ధతులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి డ్రోన్ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులు వర్చువల్ విధానంలో అందజేసిన యూస్ కేసెస్ ను ఇప్పుడు రియాల్టీగా అభివృద్ధి చేసి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వారికి తాము సహకారం అందిస్తామన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఔత్సాహిక విద్యార్థుల రూపొందించే యూస్ కేసెస్‌ను పరిశీలించడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులు అభివృద్ధి చేసుకు వచ్చిన యూస్ కేసెస్ వాస్తవికంగా క్షేత్రస్థాయిలో ఆచరణీయ సాధ్యమైనవి, సౌలభ్యమైనవి అయితే వాటిని ప్రభుత్వ శాఖల్లో అమలు చేసి విద్యార్థులకు సహకారం కూడా అందిస్తామన్నారు.

### ఓర్వకల్లులో డ్రోన్ సిటీ

డ్రోన్ రంగాన్ని ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డ్రోన్ రంగం అభివృద్ధి కొరకు డ్రోన్ పాలసీ రూపొందించిందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దేశానికి ఏపీని డ్రోన్ క్యాపి



టల్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఆశయమన్నారు. ఔత్సాహిక విద్యార్థులు డ్రోన్‌తో వినూత్న ఆవిష్కరణలు చేసి తమను సంప్రదించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ సివిల్ డిపార్టుమెంట్ విభాగాధిపతులు డాక్టర్ రవితేజ, డాక్టర్ ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

### మారిటైమ్ డ్రోన్

డ్రోన్లతో వివిధ రకాలైన వినూత్న సేవలందించేలా విద్యార్థులు రూపొందించిన సరికొత్త యూస్ కేసెస్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. సముద్ర తీర ప్రాంతాల్లో గస్తీ మరింత సులభతరం చేసేలా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ విద్యార్థులు అభివృద్ధి చేసిన మేరిటైమ్ డ్రోన్ ఆకట్టుకుంది. సముద్ర తీర ప్రాంతంలో అనుమతి లేని అక్రమంగా చొరబడే పడవలను గుర్తించడం, సముద్రంలో




ఎవరైనా కొట్టుకుపోతున్నా ఇట్టే పసిగట్టి వారిని రక్షించడానికి ఉపయోగపడేలా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ విద్యార్థి మణికంఠ రూపొందించిన మారిటైమ్ సర్వైలెన్స్ డ్రోన్ ప్రదర్శనలో ఆకట్టుకుంది.

### వన్య ప్రాణులను పసిగట్టే డ్రోన్

అడవుల నుంచి జనావాసాలకు వస్తున్న వన్య ప్రాణుల గమనాన్ని పసిగట్టగలిగేలా నాగార్జున యూనివర్సిటీ విద్యార్థులు కె.నరేన్ కౌశిక్, జాన్వీలు రూపొందించిన వైల్డ్ లైఫ్ సర్వైలెన్స్ డ్రోన్ ఆలోచింపజేసింది. వన్యప్రాణులు ఏ దిశలో వెళుతున్నాయనేది నిరంతరాయంగా పసిగట్టేలా ఈ డ్రోన్ రూపొందించారు. రాత్రిపూట కూడా జంతువుల కదలికలను పసిగట్టేలా అత్యాధునిక థర్మల్ కెమెరాలను ఇందులో ఉపయోగించారు. దీనివల్ల ఆయా జంతువు ఏ దిశలో కదులుతుందో చెప్పి దాన్ని పట్టుకుని తిరిగి అడవిలో వదిలేసేలా అటవీ శాఖాధికారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎండీ తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. దీంతో పాటు ఈ యూనివర్సిటీ విద్యార్థులు అక్వా రైతులకు ఉపయోగపడేలా అన్ మ్యాన్డ్ సర్వైలెన్స్ డ్రోన్ రూపొందించారు. నీళ్లు మనుషులు తాగడానికి పనికొచ్చేలా లేక పొలాలకు ఉపయోగించడానికి పనికొస్తాయా లేదా అనే పరీక్షించి చెప్పే సాంకేతిక ఉన్న డ్రోన్లు, అలాగే ఒక కంపెనీ, ఇల్లు, సంస్థలో వాటికి సంబంధించిన వ్యక్తులు తప్ప బయట వ్యక్తులు వస్తే వారిని గుర్తించి వెంటనే సమాచారం పంపే తరహా డ్రోన్లు కూడా మరికొంతమంది విద్యార్థులు రూపొందించారు.

## గత 5 ఏళ్ళలో దోచుకున్న నేతలకు శిక్ష తప్పదు!

- లంకా దినకర్ హెచ్చరిక



**న్యూఢిల్లీ:** "అంత్యోదయ స్ఫూర్తి సంక్షేమం అవశ్యం – ఉచిత పథకాలు ఆర్థిక అనర్థం" సుప్రీం కోర్టు ఉచిత పథకాలపై చేసిన వ్యాఖ్యలను అర్థం చేసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోకుంటే ఆర్థిక అనర్థం తథ్యమని ‘20 సూత్రాల ఛైర్మన్’, బీజేపీ నేత లంకా దినకర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన గురువారం ఇక్కడి ఏపీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన పేదలకు నిలదొక్కుకునే శక్తి వచ్చే వరకు మాత్రమే సంక్షేమ పథకాలు అంత్యోదయ స్ఫూర్తితో జరగాలి.

దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని గణాంకాలు చెబుతున్నా, చాలా రాష్ట్రాలలో ప్రభుత్వ పథకాల అమలులో అర్హుల సంఖ్య సవరించడం లేదు. జగన్ పాలనలో 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ముంచి, సంక్షేమం ముసుగులో వనరులు దోచేశారని దినకర్ ఆరోపించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... విధ్వంసం అయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అర్హులకు ప్రభుత్వ పథకాలు తప్పు కాదు, అనర్హులను అర్హులుగా చూపి ప్రభుత్వ ధన దుర్వినియోగం తప్పు. వివిధ జిల్లాలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తుంటే, అయిదేళ్ళ అస్తవ్యస్త విధ్వంసకర పాలన అవశేషాలు బయటపడుతున్నాయి. గత అయిదేళ్ళలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం మూడు రకాలుగా జరిగింది. ఒకటి – పథకాల నిధులు అస్మదీయుల జేబులోకి మరల్చడం, రెండు – ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిధులు దోచేయడం... మూడు – ప్రభుత్వ ఆదాయాన్ని నేరుగా ఖజానాలోకి రాలేదు. ఇంకా, కేంద్ర ప్రాయోజిత పథకాలకు, ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు జగన్ పాలనలో సమకూర్చలేదు. జగన్ పాలనలో జల్ జీవన్, అమృత్, ఉపాధి హామీ, పీ.ఎం. ఆవాస్ యోజన నిధులు పక్కదారి పట్టాయి. ఆర్థిక సంఘం ప్రతిపాదించిన పంచాయతీలు, మున్సిపాల్టీల నిధులు ఎక్కడకు మళ్లాయో తెలియని పరిస్థితి. జగన్ పోతూ పోతూ ఆరోగ్యశ్రీ కి, విద్యాదివెన కి, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఎంత పెట్టారో మిథున్ రెడ్డి పార్లమెంట్ లో ప్రస్తావిస్తే బాగుండేది. విధ్వంసం అయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో కేంద్ర ప్రాయోజిత పథ కాలకు మ్యాచింగ్ గ్రాంట్ల కూర్పు పకడ్బందీగా కసరత్తు జరుగుతుంది. అట్టహాసంగా రూ.8,480 కోట్లతో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని అని జగన్ ప్రగల్భాలు పలికారు, కానీ అవసరమైన నిధులు కేటాయించడంలో విఫలం అవడం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మెడికల్ సీట్లను రాష్ట్రంలో వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడింది. వైసీపీ ఎం.పీ మిథున్ రెడ్డి పార్లమెంటులో అసత్యాలు వల్లెవేశారు. ఈ కాలేజీల నిర్మాణానికి అవసరమైన నిధులు ఎంత? జగన్ పాలనలో విడుదల చేసిన నిధులు ఎంత? పులివెందుల మెడికల్ కాలేజీలో విద్యార్థినుల హాస్టల్స్ నివాసయోగ్యంగా పూర్తి చేశారా? మార్కాపురం మెడికల్ కాలేజీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారా? మిగతా కళాశాలల నిర్మాణం మాటేంటి? పార్లమెంట్ లో అబద్దాలతో, అర్ధసత్యాలతో ఇంకెంత కాలం ప్రచారాలు చేస్తారు. ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేసి నాణ్యతతో కూడిన విద్య, వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక స్వాలంబన సాధించే ప్రణాళికలు రచిస్తోంది.

వైసీపీ లోపాల వల్ల కోటిపల్లి – నర్సాపూర్ , నడికుడి – శ్రీకాళహస్తి, అమరావతి రైల్వే లైన్, విశాఖపట్టణం రైల్వే జోన్ ఏర్పాటు పూర్తి కాలేదు. నేడు రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పెండింగ్ రైల్వే లైన్లు అన్ని పట్టాలు ఎక్కే పరిస్థితి కనబడుతోంది. నాసిరకపు మద్యం తయారు చేయడమే కాకుండా, నగదు లావాదేవీలతో లెక్కలో చూపించకుండా ప్రభుత్వ ఖజానాకు చేరవలసిన ఆదాయం దోచిన బొక్కలు బయటపడతాయని పురంధేశ్వరి, సీఎం రమేష్ పైన మిథున్ రెడ్డి పార్లమెంట్ లో అసందర్భ ప్రేలాపనలు చేశారు. మద్యం దోపిడీ దోషులు విచారణ ఎదుర్కొక తప్పదు, దోషులకు శిక్ష తప్పదని మిథున్ రెడ్డి గ్రహించాలి.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||



# ఇరుక్కున్న వంశీ!

(ఏ.బాబు)

వల్లభనేని వంశీని ఇప్పటి వరకూ పోలీసులు అరెస్టు చేయలేదు. మామూలుగా అయితే ప్రభుత్వం వచ్చిన రెండో రోజే ఆయనకు ఎరుపు రంగు కళ్ల ముందు కనిపించేలా చేయాల్సింది. కానీ చట్టప్రకారం చేస్తామని చెప్పి మెల్లగా న్యాయప్రక్రియ ద్వారా ఆయనపై కేసులను నడిపిస్తోంది కూటమి ప్రభుత్వం.

అందులో భాగంగా తనకు లభించిన న్యాయపరమైన అవకాశాల్ని ఆయన వినియోగించుకున్నారు. అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. కానీ అసలు ఫిర్యాదుదారుడ్నే బెదిరించి కేసు వెనక్కి తీసుకునేలా చేస్తే బయటపడిపోవచ్చని అనుకున్నాడు. కానీ అక్కడే ఓ సారి తర్వాత జరిగేదేంటో ఆలోచిస్తే.. అడుగు ముందుకు వేసేవాడు కాదు.

### ఫిర్యాదుదారును బెదిరించడం తీవ్ర నేరం

ఫిర్యాదుదారును బెదిరించడం తీవ్ర నేరం అవుతుంది. ఓ సారి కేసు నమోదు చేసిన తర్వాత తాను కేసు వెనక్కి తీసుకుంటానని ఎవరైనా వెళ్తే దాని వెనుక ఎలాంటి పరిణామాలు జరిగి ఉంటాయో ఖచ్చితంగా ఆరా తీసే వ్యవస్థ ఉంటుంది. సత్యవర్ధన్ అనే టీడీపీ ఆఫీసులో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్.. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఫిర్యాదు చేశారు. అతనితో ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా చేస్తే పని అయిపోతుందని అనుకున్నారు. అతనిని కిడ్నాప్ చేసి.. వీడియో రికార్డు చేయించి.. కోర్టుకు కూడా వారే స్వయంగా కారులో తీసుకెళ్లి.. లాయర్లను పెట్టి వాంగ్మూలం ఇప్పించారు.

### కానీ పోలీసులు అంత చేతకాని వాళ్లా ?

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి దృశ్యాలు ఎదురుగా ఉన్నాయి. ఓ ఫిర్యాదుదారు వెనక్కి తగ్గినంత మాత్రాన కేసు కొట్టేయరు. అతను ఎందుకు ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నాడో పోలీసులు విచారిస్తారు. అక్కడే అసలు విషయం బయటపడింది. సత్యవర్ధన్ ను ఐదుగురు కిడ్నాప్ చేసి బెదిరించి ఈ నాటకం ఆడించారు. సులువుగానే దొరికిపోయారు. ఇప్పటి వరకూ ఇతర కేసుల్లో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి



న్యాయపరమైన వెసులుబాటు లభించింది కానీ నేరుగా ఫిర్యాదుదారుడ్నే బెదిరిస్తే ఊరుకుంటారా ?.

### ప్రభుత్వం చట్ట ప్రకారం వెళ్తోంది కదా .. తాము చట్టవిరుద్ధంగా వెళ్తామనుకుంటే కష్టమే!

ప్రభుత్వం చట్ట ప్రకారం వెళ్తుంది కదా.. తాము చట్టవిరుద్ధంగా వెళ్లి ప్రభుత్వాన్ని, పోలీసుల్ని ఇరుకున పెట్టవచ్చని అనుకుంటున్నారేమో కానీ మొత్తానికి నేరుగా వచ్చి గుంతలో దూకినట్లయింది. ఇప్పుడు వంశీకి బెయిల్ రావడం కూడా అంత తేలిక కాదు. పోలీసుల్ని.. న్యాయవ్యవస్థను కూడా తప్పుదోవ పట్టించేలా ఫిర్యాదుదారుల్ని బెదిరిస్తే ఏ వ్యవస్థ కూడా క్షమించదు.



# వంశీ కెరీర్‌ను నాశనం చేసిన జగన్

2019లో రాష్ట్రం అంతా జగన్ గాలి వీస్తే ఆ గాలికి ఎదురు నిలబడి గెలిచిన వ్యక్తి వల్లభనేని వంశీ.. ఆ గెలుపుకి ఒక ప్రత్యేకత ఉంది. గన్నవరంలో 1999, 2009లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలవర్ధన రావు, 2014లో గన్నవరంలో వైసీపీ తరపున పోటీ చేసి ఓడిన దుట్టా రామచంద్రరావు, కొత్తగా వైసీపీలో చేరి అతి తక్కువ కాలంలో మాస్ ఫాలోయింగ్ పెంచుకున్న యార్లగడ్డ వెంకటేశ్వరరావు. ఈ ముగ్గురూ వైసీపీ వైపు నిలబడగా వంశీ ఒక్కడే టీడీపీ వైపు నిలబడి అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వీచిన జగన్ గాలిని సైతం ఎదిరించి ఎమ్మెల్యేగా గెలిచాడు.

టీడీపీలో గెలిచిన తర్వాత నియోజకవర్గంలో పట్టు కోసమో, ఆస్తుల రక్షణ కోసమో, ఇక టీడీపీకి భవిషత్తు లేదని నమ్మకంతోనో, తన మిత్రుడు కొడాలి నాని సూచనల ప్రకారమో కానీ 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీలోకి జంప్ చేశాడు వంశీ..

వంశీ కమ్మ కులానికి చెందిన నాయకుడు అవ్వడం వలన జగన్ కి అతని మీద నమ్మకం లేదు. అతని చేరికపై ఇష్టం కూడా లేదు. కేవలం చంద్రబాబుకి ప్రతిపక్ష నేత హోదా లేకుండా చెయ్యాలనే ప్లాన్ లో భాగంగా వంశీని వైసీపీలోకి చేర్చుకున్నాడు. అప్పటికే పార్టీలో ప్రభుత్వంలో కమ్మ వారికి ఎటువంటి పనులు జరగడానికి వీల్లేదు అని జగన్ అంతర్గతంగా నిర్ణయం తీసుకున్న కారణంగా, వైసీపీలో చేరిన వల్లభనేని వంశీకి చాలాకాలం పాటు జగన్ ప్రాపకం దొరకలేదు.

జగన్ ప్రాపకం కోసం అప్పట్లో వంశీ చాలా ప్రయత్నాలు చేశాడు. అందులో భాగంగా జగన్ ను ఎప్పుడైనా కలవగలిగే విజయసాయి రెడ్డి అనుచరుడు గుర్రంపాటి దేవేంద్ర రెడ్డికి దగ్గర అవ్వడానికి ప్రయత్నం చేశాడు. గుర్రంపాటి దేవేంద్ర రెడ్డిని కలవడం కోసం వంశీ అనుచరుల్లో ఒకరైన వ్యక్తి ,అప్పట్లో కొన్నిసార్లు నాకు ఫోన్ చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ తర్వాత కాలంలో దేవేంద్ర రెడ్డిని వంశీ కలిసాడు. ఆవిధంగా దేవేంద్ర రెడ్డికి దగ్గరైన తర్వాత కొడాలి నాని, దేవేంద్ర రెడ్డితో కలిసి లోకేష్ జూమ్ కాల్ మీటింగ్ లోకి చొరబడిన విషయం మీ అందరికీ తెలిసిందే.

చంద్రబాబుని మానసికంగా వేధించడం కోసం భువనేశ్వరి ని తిట్టే విధంగా కమ్మ కులానికి చెందిన వంశీకి బాధ్యతలు ఇచ్చాడు జగన్. భువనేశ్వరి ని తిడితే వంశీకి టీడీపీలో శాశ్వతంగా తలుపులు మూసుకుపోతాయి. అప్పుడు ఎలక్షన్స్ లో సీటు ఇవ్వకపోయినా వైసీపీలోనే ఉండిపోతాడు. ఆవిధంగా ప్లాన్ ప్రకారం నారా భువనేశ్వరి ని తిట్టే విధంగా తాడేపల్లిలో స్క్రిప్ట్ తయారు చేసి వంశీకి ఇచ్చాడు.

భువనేశ్వరి ని వంశీ అన్న మాటలు వంశీ సొంత మాటలు కాదు, జగన్ ప్లాన్ లో భాగంగా అన్న మాటలు.. చంద్రబాబు ని, లోకేష్ ని తిట్టించడం కోసం %+ఎణ% కృష్ణ మోహన్ అనే వ్యక్తి తాడేపల్లిలో స్క్రిప్టులు రాస్తూ ఉంటాడు. ఈ విషయం నేను చెప్పడం కాదు, అప్పట్లోనే వైసీపీ నుండి బయటకు వచ్చిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వయంగా చెప్పడం జరిగింది. రీసెంట్ గా బీజేపీలో చేరిన రవిచంద్రా రెడ్డి కూడా ఆ విషయం చెప్పడం జరిగింది.

స్క్రిప్ట్ ఎవరిదైనా, ప్లాన్ ఎవరిదైనా తిట్టింది వంశీ కాబట్టి అతను ఖచ్చితంగా శిక్షార్హుడు. వారు తిట్టమని చెప్పినంత మాత్రాన తిట్టడానికి వంశీకి బుద్ధి జ్ఞానం విచక్షణ అనేవి ఉండాలి. ఎంత జగన్ ప్రాపకం కోసం ఎదురు చూస్తే మాత్రం మాజీ సీఎం కూతురు, మాజీ సీఎం అలాగే అప్పటి ప్రతిపక్ష నేత భార్య అయిన 70ఏళ్ల మహిళ క్యారెక్టర్ గురించి నీచంగా మాట్లాడటం చాలా పెద్ద తప్పు.

ఇక్కడ టీడీపీ అభిమానులు గుర్తించాల్సిన విషయం ఏంటంటే ..టీడీపీ ఎమ్మెల్యే మీద టీడీపీ అభిమానులే పగపట్టే విధంగా జగన్ స్కెచ్ వేసాడు అనే విషయం. మర్డర్ చేసిన వ్యక్తి కన్నా చేయించిన వ్యక్తి అసలైన నేరస్థుడు. అలాగే భువనేశ్వరి ని తిట్టిన వంశీ కన్నా తిట్టించిన జగన్ అసలైన దుర్మార్గుడు. ఈ విషయాన్ని మరచి కేవలం వంశీ మీదనే పగ పెంచుకున్న కారణంగా ..జగన్ ను కూడా ఈ విషయంలో భాగస్తుడిని చెయ్యాలని టీడీపీ అభిమానులకు నా సూచన.

- అమృత్

**ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపు కు కృషి చేయాలని ఆరుకు పార్లమెంట్ అధ్యక్షులు తణుకు నియోజక వర్గ పరిశీలకులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజక వర్గం లో ఇరగవరం మండలంలో రేలంగి పంచాయతీ లో ఇంటింటి కీ తిరుగుతూ పట్టభద్రుల ఓటర్లను కోరారు.**



# వంశీ అరెస్ట్ ఎందుకు?

ముందు రెండు సామెతలు చెప్పుకుంటే నేను రాసింది పూర్తిగా అర్థం అవుతుంది

**సామెత 1**

దారికిపోయే కంపని ముడ్డికి తగిలించుకున్నాడట

**సామెత 2**

పడుకున్న గుర్రాన్ని లేపి తన్నించుకున్నాడట

ఇవి రెండూ వినగానే నేనేదో వంశీ సానుభూతి పరుణ్ణి ..."పాపం అరెస్ట్ అయ్యాడు "అని కన్నీళ్లు కురిపించే బ్యాచ్ అని మాత్రం అనుకోకండి. విషయాన్ని విశ్లేషిస్తున్న అంతే

మొదట తెలుసుకోవలసింది ఏంటంటే.. వంశీని అరెస్ట్ చేసింది గన్నవరం టీడీపీ ఆఫీస్ ను తగలబెట్టించినందుకు కాదు. అసలు ఆ కేసులో అరెస్టుకు అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆల్రెడీ ఆ కేసులో వంశీ కి ముందస్తు బెయిల్ ఉంది.

మరి ఇప్పుడు ఇంత అర్జెంటుగా ఎందుకు చేశారంటే ? పైన చెప్పగా రెండు సామెతలు అచ్చం అలాగే చేశాడు.

ఎంతటి గోల్డెన్ ఛాన్స్ దొరికిందో వంశీకి!

టీడీపీ అధికారంలోకి రావటం సంగతి పక్కన పెట్టండి మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తయ్యిందో లేదో.. ఇద్దరు సహోదరులు వంశీ– నాని లెక్కింపు కేంద్రం నుండి జంప్.

అదే రోజు బహుశా మొదటి తిరుగుబాటు వంశీ చవిచూశారు ఒక కార్యకర్త రూపంలో.

దాదాపు కొట్టినంత పనిచేశాడు.

ఇక అక్కడి నుండి గాయబ్ వంశీ ..కంటికి కనిపించలేదు.

ఆంధ్రలో లేడన్నారు , అమెరికా పోయాడన్నారు ..పోవటం కాదు అక్కడే సెటిల్ అయ్యాడని పుకార్లు లేపారు. ఫోన్ స్విచ్ ఆఫ్ , నంబర్ పనిచేయదు.

మీకు గుర్తుండే ఉంటుంది జర్నలిస్ట్ జాఫర్.. వంశీ ఎక్కడ , ఉన్నాడా పోయాడా పారిపోయాడా అంటూ ఒక పెద్ద ప్రోగ్రామ్ చేశాడు. మరో పక్క ఈ కేసు కాస్త సీఐడీ కి బదిలీ అయ్యింది.

అజ్ఞాతంలో ఉండి టీడీపీ అధినాయకత్వం తో కాళ్ళ బేరానికి ప్రయత్నాలు అని కూడా అనేక స్టోరీలు ప్రచారంలోకి వచ్చాయి. ఎప్పుడైతే సీఐడీ కి కేసు బదిలీ జరిగిందో అప్పుడే ఒకసారి ఆయన అరెస్ట్ అని ,మరోసారి ఆయన అనుచరులు అరెస్టు అని హడావిడి కూడా నడిచింది.

ఇన్ని ప్రతికూలతలు ఉన్నా వంశీ తెలివిగా న్యాయస్థానం తలుపు తట్టాడు. నేను వీరుణ్ణి , సూరుణ్ణి అనకుండా తెలివిగా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నం చెయ్యటం మొదలు పెట్టాడు. ఫైనల్ గా సుప్రీమ్ నుండి ముందస్తు బెయిల్ కూడా పొందాడు.

అది కూడా ఏమీ సింపుల్ గా దొరకలేదు. కింద కోర్టుల్లో తిరస్కారాలు ఎదురయ్యాకా,

ఎప్పటికో సాధించాడు. అప్పుడు గానీ వంశీ బహ్యప్రపంచంలోకి రాలేదు. కార్యకర్తలకు మొహం చూపించలేదు. అసలు నియోజకవర్గంలో అడుగు కూడా పెట్టలేదు.

ఇక్కడ గమనించాల్సి ప్రభుత్వం ఎన్ని అవకాశాలు దొరికినా ఎందుకు అరెస్టు చేయలేదు అనేది!

ఖచ్చితంగా ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న.

బహుశా కక్షసాధింపు అనే ముద్ర పడుతుంది అని భయం కావచ్చు, లేదా చట్టప్రకారం గట్టిగా లాక్ చేద్దాం అని కావచ్చు, అల్లాటప్పాగా కాకుండా గట్టిగా కొట్టాలి దెబ్బ అని కావచ్చు.

చెప్పుకుంటూ పోతే ఇలాంటి కావచ్చు.. కావచ్చు అనే కారణాలు బోలెడు రావొచ్చు.

అయితే కథ ఇలా నడిస్తే ,సాఫీగా సాగితే కిక్కేముంది అని అనుకున్నాడో ...టైం బ్యాడ్ అయ్యింది బుద్ధి వక్రించిందో తెలియదు కానీ..

ఒక దిక్కుమాలిన ఐడియా వేసాడు.

అసలు కేసే లేకుండా చేస్తే ఎలా ఉంటుంది?

దానికోసం ఎంతకైనా తెలిగిస్తే ఎలా ఉంటుంది?

అందుకోసం ఎలాంటి క్రిమినల్ ఐడియా అయినా సరే వేస్తే ఎలా ఉంటుంది?

అవసరం అయితే కొద్దో గొప్పో పాపం చేస్తే ఎలా ఉంటుంది?

ఇలా ఆలోచించటం మొదలెట్టాడు.

ఈ క్రమంలో అన్ని అంచల్లో సక్సెస్ అయ్యాడు.

ఎంతటి సక్సెస్ అంటే.. టీడీపీ కి షాక్ తగిలింది.. షాక్ ఇచ్చాడు అనే పదాలు ఉపయోగించినా, ఆ భావాన్ని వర్ణించటానికి వాటి స్థాయి సరిపోదేమో అనిపిస్తుంది.



దిమ్మతిరిగి బొమ్మ కనిపించింది టీడీపీ కి. అవమాన భారంతో తలవంచక తప్పని పరిస్థితి

ఎంతటి మాస్టర్ ప్లాన్ ఇది?

తమ పార్టీ ఆఫీస్ లో పనిచేసే ఉద్యోగి.

అందునా ఆ ఘటనలో ప్రత్యక్షంగా ఉన్న బాధితుడు, ఆ కేసుకు



ఫిర్యాదు దారుడు.

అసలా సంఘటనతో నాకు సంబంధం లేదు.

అసలా కేసుతోనే సంబంధం లేదని కోర్టుకు ఎక్కి అఫిడవిట్ ఇవ్వటం అంటే ఇది ఆ పార్టీకి ఆత్మహత్యా సదృశ్యం.

ఆ కార్యకర్తలకు తీరని తలవంపు.

ఇక అధినాయకత్వానికి ఎంతటి విషమ స్థితో,

ఎంతటి అవామానమో వర్ణించటానికి మాటలు చాలవు!

మాస్టర్ స్ట్రోక్ లాంటి ఈ ఘటనతో గెలిచాం అని.. వంశీ ఫాం హౌస్ పార్టీలు కూడా చేసున్నాడట.

కసితో రగులుతున్నాం అని ఇవతలి పక్షం గమ్మున ఉండకుండా వ్యూహం రచించింది.

దారులు వెతికింది.

మరిప్పుడు ఏం జరుగుతుంది సామాన్య జనం కూడా ఆసక్తిగా ఎదురు చూశారు.

సరిగ్గా అప్పుడే అరెస్ట్ అరెస్ట్ అంటూ బ్రేకింగ్..

ఎందుకు అరెస్ట్ అంటే వచ్చిన సమాధానం వింటే నోరెళ్ళబెట్టటం మనవంతు అయ్యింది.

ముందస్తు బెయిల్ తో సంతృప్తి పడక... కేసే లేకుండా కప్పెట్టేదాం అనుకొని వంశీ తీసిన గోతిలో ఇప్పుడు తానే పడిపోయాడు.

ఫిర్యాదు చేసిన వాడే నాకు ఈ కేసుతో సంబంధం లేదని ఎదురుతిరిగితే తాను బయటపడతా అనుకున్నాడు. కానీ..

అలా ఎదురుతిప్పటం కోసం ఏకంగా కిడ్నాప్ చేస్తే , చంపేస్తా అని బెదిరిస్తే , అంతం చేస్తా అని అణిచివేస్తే ఎప్పటికైనా ప్రమాదమే తప్ప, ప్రమోదం కాదు అన్న సంగతి మరచిపోయాడు.

అవమాన భారంతో రగిలిపోతున్న టీడీపీ కి ఆలోచన వచ్చింది. ఇలా ఎలా జరిగిందో తెలుసుకోవాలన్న పంతం పెరిగింది.

అది పెద్ద కష్టం కూడా కాదు. అధికారం ఉన్నది వాళ్ళ చేతిలోనే కదా?

తీగ లాగారు డొంక కదలం కాదు దద్దరిల్లిపోయింది.

ఫిర్యాదు దారుడి కిడ్నాప్ దగ్గర నుండి

బెదిరించిన తీరు దగ్గర నుండి

ఏం చెప్పి బెదిరించారు?

ఎక్కడ దాచారు?

ఎంత ఇచ్చారు?

అప్పుడు వంశీ ఎక్కడ ఉన్నాడు?

ఈ సంతోషం లో వంశీ ఎక్కడ ఎవరితో పార్టీ చేసుకున్నాడు అన్నీ అన్నీ బయటపడ్డాయి.

ఇక క్షణం ఆలస్యం చెయ్యలేదు ప్రభుత్వం.

రగిలే కసితో రంకెలు వేస్తూ వెళ్లి వంశీని దొరకబుచ్చుకున్నారు.

హైదరాబాద్ నుండి విజయవాడ తెచ్చారు.

కొసమెరుపు ఏమిటీ అంటే.. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేసిన 31 మంది వైసీపీ నాయకులకు బెయిల్ రిజక్ట్ చేసింది కోర్టు. అది కూడా ఈరోజే వచ్చింది తీర్పు.

ఇప్పుడు ఈ కిడ్నాప్ కేసు ఆధారంగా చూపి, రేపు ముందస్తు బెయిల్ రద్దు దిశగా కూడా పోలీసులు ముందడుగు వెయ్యబోతున్నారట.

నేను స్టార్టింగ్ లో రెండు సామెతలు చెప్పా అవి ఎందుకో ఇప్పుడు అర్ధం అయ్యిందా?

కడుపులో చల్ల కదలకుండా హ్యాపీగా ఉండే అవకాశం కాలదన్నుకుని, ఇప్పుడు కటకటాలపాలు కాబోతున్నాడు వంశీ.

- కిషోర్ కుమార్

(జర్నలిస్ట్)

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 ||





## ప్రభాస్, హను రాఘవపూడి ప్రాజక్ట్‌లో అనుపమ్ ఖేర్

మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 ఎడి తర్వాత రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం కొలాబరేట్ అయ్యారు. ప్రముఖ పాన్-ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్ తో విజువల్ వండర్ గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు.


గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను "అద్భుతం" అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగా వున్నారు. దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు.

## సుమంత్ ప్రభాస్, జగపతి బాబు, సెకండ్ షెడ్యూల్ పూర్తి



తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. MR ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో హై-ఎనర్జీ సన్నివేశాలు చిత్రీకరించారు. వీటిలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కింద్ ఆటో రేస్ సీక్వెన్స్, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లు ఉన్నాయి, ఇవి థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తాయి.

అలాగే సుమంత్ ప్రభాస్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సుదర్శన్, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మలతో కూడిన కామెడీ ట్రాక్‌లను చిత్రీకరించారు. రేలంగి, భీమవరం, సకినేటిపల్లి లంక, అంతర్వేది ఆలయ ప్రాంగణంతో సహా అందమైన లోకేషన్స్ లోషూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్‌లో అనేక కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, లైలా, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్ షూటింగ్ లో పాల్గొన్నారు. ఇప్పుడు టీం మూడవ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది, ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభమై మార్చి మిడ్ టైం వరకు కొనసాగనుంది. ఇందులో పాటలు, ఇతర కీలకమైన సన్నివేశాల చిత్రీకరించనున్నారు.



## ఏమి మాట్లాడినా చైతూ గురించేనా?

సమంత రూత్ ప్రభు ఇప్పుడు తన కెరీర్‌పై మరింత ఫోకస్ పెట్టింది. విడాకుల అనంతరం ఆమె జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. సినిమాల్లో కొత్త ఛాలెంజ్‌లు తీసుకోవడం, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్టులు ఎంపిక చేసుకోవడం వంటి వాటితో ముందుకు సాగుతోంది. అయితే, ఆమె సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేస్తే అది గట్టిగానే ట్రెండ్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఆమె చేసిన ఓ పోస్ట్ మళ్లీ చర్చనీయాంశమైంది. "మనుషులు ఒక స్థితిలో ఉండిపోరు.. వారు మారిపోతూనే ఉంటారు" అనే సందేశాన్ని షేర్ చేసింది. దీంతో సోషల్ మీడియాలో దీన్ని నాగచైతన్య - శోభిత విషయానికి లింక్ చేసేస్తున్నారు. సామ్ నెగిటివ్ గా చేయకపోయినా అలాగే పాజిటివ్ గా స్పందించినా కూడా వారి గురించే అన్నట్లు హైలెట్ చేస్తున్నారు. అయితే అభిమానుల అభిప్రాయాలను బట్టి చూస్తే, ఇది పూర్తిగా తప్పు. సమంత తన జీవితాన్ని, తన కెరీర్‌ను గాడిలో పెట్టుకునే పనిలో ఉంది. ఆమె ప్రస్తుతం తన ఆలోచనలను, జీవితం గురించి తనకు వచ్చిన అనుభవాలను పంచుకుంటోంది. ఆమె చెప్పే ప్రతి పదాన్ని చైతన్య సంబంధిత వ్యవహారాలతో ముడిపెట్టడం అన్యాయం. విడాకుల అనంతరం సమంత వ్యక్తిగత జీవితాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రపంచమంతటా అనుభవాలను పెంచుకుంటూ, కొత్త అవకాశాలను ఒడిసిపట్టుకుంటూ తనకు నచ్చిన జీవితాన్ని గడుపుతోంది.. అని అభిమానులు దీనికి తగిన విధంగా కౌంటర్ ఇస్తున్నారు. సమంత నెవ్వర్ బిఫోర్ అనేలా ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులు చేస్తోంది, ముంబై, లాస్ ఏంజెలెస్ లాంటి చోట్ల ప్రముఖులతో మీటింగ్స్ జరుపుతోంది. ఈ క్రమంలో ఎన్నో అనుభవాలు ఎదురవుతున్నాయి. వాటిలో మంచి చెడులో కొన్ని భావాలను సోషల్ మీడియాలో షేర్ చేయడం సహజమే. ఈ విషయం అభిమానులకైతే బాగా అర్థమైంది. కానీ కొంతమంది మాత్రం ఏం జరిగినా సమంతను చైతన్య జీవితం వైపు లాగిపోవడం కేవలం ట్రోలింగ్ కోసమేనని ఫ్యాన్స్ అంటున్నారు. విడాకుల తర్వాత కూడా సమంత ఎప్పుడూ చైతన్య గురించి నెగటివ్‌గా మాట్లాడలేదు. ఆమె చేసిన ప్రతి చిన్న కామెంట్‌ను చైతూ, శోభితల వ్యవహారానికి అన్వయించడాన్ని అభిమానులు తప్పుబడుతున్నారు. ఇక సమంత రేంజ్ పెరుగుతూనే ఉంది. ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో అవకాశాలు చూస్తోంది. ఓటీటీలో ఇప్పటికే సిటాడెల్ ప్రాజెక్ట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రీచ్ పొందుతోంది. అలాగే నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి ఆమె సీరియస్‌గా ప్లానింగ్ చేస్తోంది. ఏదేమైనా ఆమె ఏదైనా పోస్ట్ చేస్తే అది ఆమె వ్యక్తిగత ఆలోచనలతో సంబంధముంటుంది, లేదా ఉండకపోవచ్చు.




## బుక్ మై షోలో తల మూవీ టికెట్‌ను కొన్న నాగార్జున

దీపా ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా 'తల'. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ,ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. తల సినిమా ఈ 14న విడుదల కాబోతోంది. ఇప్పటికే తలపై భారీ అంచనాలున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ చూసిన వాళ్లంతా ప్రామిసింగ్‌గా ఉందని మెచ్చుకుంటున్నారు.


ఇక తాజాగా కింగ్ నాగార్జున బుక్ మై షోలో ఈ మూవీ ఫస్ట్ టికెట్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర ట్రైలర్ ను చూసి చాలా మెచ్చుకున్నారు. రాగిన్ రాజ్ పెద్ద హీరో అవుతాడని ఆశీర్వదించారు. అమ్మ రాజశేఖర్ డైరెక్షన్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని కితాబునిచ్చారు. అమ్మ రాజశేఖర్ తో తన మొదటి పరిచయాన్ని గుర్తు చేసుకుని ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధించాలని ఆకాక్షిస్తూ.. నిర్మాత శ్రీనివాస్ గౌడ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. బుక్ మై షోలో నాగార్జున తల మూవీ ఫస్ట్ టికెట్ ను కొనడం ఈ సినిమా సాధించబోతోన్న పెద్ద విజయానికి చిహ్నం అని దర్శకుడు అమ్మ రాజశేఖర్ ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## బాపు అరుదైన సినిమా.. ఎక్సయిటెడ్‌గా ఎదురు చూస్తున్నాను- రానా దగ్గుబాటి

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో రానా దగ్గుబాటి, తిరువీర్ ఈ ఈవెంట్ కు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ..రెగ్యులర్ కి భిన్నంగా వుండే ఇలాంటి జోనర్స్ రావడం చాలా అరుదు. ఒక కల్చర్ ని చూపించే జానర్స్ రావడం ఆడియన్ గా చాలా ఎక్సయిటెడ్ గా వున్నాను. టీం అందరికీ అల్ ది వెరీ బెస్ట్'అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ.. బాపు టైటిల్ పెట్టగానే నచ్చేసింది. ఇందులో ప్రమోషనల్ కంటెంట్ నా బాల్యానికి తీసుకెళ్ళింది. ట్రైలర్ లో మట్టివాసన కనిపించింది. బ్రహ్మాజీ గారిని ఇలాంటి పాత్రల్లో చూస్తే కడుపునిండిపోయింది. దయ గారు చాలా మంచి సినిమా తీశారు. అందరూ ఆదరిస్తారని కోరుకుంటు న్నాను'అన్నారు .

## అఖిరానందన్ హై ఓల్టేజ్ టీజర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వారసుడు అకిరా నందన్ కోసం ఫ్యాన్స్ ఏ స్థాయిలో ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటివరకు సినిమా ఇండస్ట్రీలో ఎందరో వారసులు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. కానీ జూనియర్ పవర్ స్టార్ ఎంట్రీ మాత్రం మామూలుగా ఉండదని తెలుస్తోంది. 20 ఏళ్ల వయసులోనే అతని కటౌట్ బాక్సాఫీస్‌కి హెచ్చరికగా కనిపిస్తోంది. వెండితెరపై కనిపిస్తే మామూలు హైట్స్ లోకి వెళ్లదని స్పష్టమవుతోంది. బయట ఎక్కడ కనిపించినా ఫ్యాన్స్ అతన్ని చూడటానికి ఎగబడుతున్నారు. రీసెంట్ గా తండ్రితో కలిసి దేవాలయాల సందర్శన యాత్రలో పాల్గొన్న అఖిరా నిండైన గెడ్డంతో పవర్‌ఫుల్ గా దర్శనమిచ్చాడు. ఇక సోషల్ మీడియాలో అతని ఫోటోలకు వచ్చే రెస్పాన్స్ అసాధారణం. ఇక తండ్రి పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి గా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, జనసేన నేతగా దేశవ్యాప్తంగా మంచి క్రేజ్ అందుకుంటున్నారు. అలాంటి పవర్‌ఫుల్ లీడర్ నుంచి వచ్చే వారసుడు కావడంతో పాన్ ఇండియా రేంజ్‌లో కూడా అతని పై ఫోకస్ ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. పవర్ స్టార్ ఫ్యాన్స్ అకిరా నందన్‌కు ఇస్తున్న ఎలివేషన్స్ కూడా మామూలుగా లేవు. సోషల్ మీడియాలో అతని వీడియోలు, ఫోటోలు సినిమాల టీజర్స్‌కి మించి పవర్‌ఫుల్‌గా తయారవుతున్నాయి. ఇటీవల, ఒక ఫ్యాన్ ప్రభాస్ "మిర్చి" సినిమాలోని డైలాగ్‌తో అకిరా విజువల్స్‌ను హైలైట్ చేస్తూ ఎడిట్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. హీరోను ఎలివేట్ చేస్తూ చెప్పే ప్రతీ డైలాగ్ కూడా అకిరాకు పర్ఫెక్ట్‌గా సెట్ అయింది. అకిరా నందన్‌ను మొదట ఎవరు డైరెక్ట్ చేస్తారో తెలియదు కానీ, ఆ డైరెక్టర్ కు అకిరా ఎంట్రీ మూవీనే కెరీర్‌లో బెస్ట్‌గా నిలిచే అవకాశం ఉందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అకిరా నందన్ హీరోగా ఎంట్రీ ఇస్తాడా లేదా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. గతంలో అతను విదేశాల్లో నటనలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. మార్షల్ ఆర్ట్స్, డాన్స్‌లో ప్రత్యేక శిక్షణతో పాటు, మ్యూజిక్ పైన కూడా మంచి అవగాహన కలిగి ఉన్నాడు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144